తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
03 అక్టోబర్ 2026
పేజీలు : 8
Follow :

# మర్రిగూడలో ఎంపీడీవో ఇష్టారాజ్యం!

- 18 గ్రామపంచాయతీలకు అధికారుల వేధింపుల సెగ?
- సర్పంచుల ఫిర్యాదులు.. కార్యదర్శులపై ఒత్తిళ్ల ఆరోపణలు!
- వివాదాల్లో అధికారి.. అండగా నిలుస్తున్న అధికార పార్టీ నాయకుడెవరు?
- లక్షల్లో అవకతవకల ఆరోపణలపై కలెక్టర్‌కు ఫిర్యాదుకు సన్నాహాలు!
- మహిళా కార్యదర్శి ఫిర్యాదుపై ఉత్కంఠ.. ఉన్నతాధికారులు స్పందించేదెప్పుడు?







మర్రిగూడ, అక్టోబర్2 (జనంసాక్షి)
గ్రామాల అభివృద్ధికి దిశానిర్దేశం చేయాల్సిన మండల పరిషత్ కార్యాలయమే వివాదాలకు కేంద్రంగా మారుతోందా? ప్రజలు ఎన్నుకున్న సర్పంచులకు, గ్రామపంచాయతీ కార్యదర్శులకు సహకరించాల్సిన అధికారుల వ్యవహార శైలిపై అసంతృప్తి వ్యక్తమవుతోందా? మర్రిగూడ మండలంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఒకవైపు సర్పంచుల ఫిర్యాదులు, మరోవైపు కార్యదర్శులపై ఒత్తిళ్లు ఎదురవుతున్నాయనే ఆరోపణలు, ఇంకోవైపు ఆర్థిక అవకతవకలపై ఫిర్యాదుకు సన్నాహాలు.. వెరసి మండల పరిషత్ కార్యాలయ పనితీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**సర్పంచులకే సహకారం కరువైందా?**

గ్రామ ప్రజలు ఎన్నుకున్న సర్పంచులు తమ గ్రామాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాలు సాధించాల్సి ఉంటుంది. అయితే మర్రిగూడ మండలంలో సర్పంచులకు తగిన గౌరవం, సహకారం అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎంపీడీవో వ్యవహారశైలిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సర్పంచులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోకుండా వ్యవహరిస్తున్నారనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ ఫిర్యాదు ప్రాధాన్యత సంతరించుకుంది.

**కార్యదర్శులపై వేధింపుల ఆరోపణలు!**

గ్రామపంచాయతీ కార్యదర్శుల విధుల నిర్వహణలో అనవసర ఒత్తిళ్లు ఎదురవుతున్నాయనే ఆరోపణలు మరింత చర్చకు దారితీస్తున్నాయి. ఎన్నికల సమయంలో తమకు ఇవ్వాల్సిన డబ్బుల విషయాన్ని అడిగినందుకే కొందరు కార్యదర్శులను లక్ష్యంగా చేసుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వార్తా లోపలి పేజీలో



## గాంధీజీ అడుగుజాడల్లో నడవడం అందరి బాధ్యత

### కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 2( జనంసాక్షి)
జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మిగతా 2లో

## విద్యుత్ షాక్‌తో జత ఎద్దులు మృతి

### రూ.4 లక్షల నష్టం




పెద్దవూర అక్టోబర్ 2 (జనంసాక్షి)
ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తగలడంతో జత ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందిన విషాద సంఘటన పెద్దవూర మండలం వెల్మగూడెం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితుడు సబ్బసాని వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... తన పొలంలోని అగ్రికల్చర్ మోటార్‌కు వెళ్లే విద్యుత్ వైరు ప్రమాదవశాత్తు ఎద్దులకు తగలడంతో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలు విడిచాయి. మృతి చెందిన ఎద్దుల విలువ వార్తా లోపలి పేజీలో




## జాతిపిత గాంధీ సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకం

### సత్యం, అహింస, శాంతి మార్గాల్లో ప్రతి ఒక్కరూ పయనించాలి

### కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం /సెప్టెంబర్ 3 /జనంసాక్షి
జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వార్తా లోపలి పేజీలో

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి : కలెక్టర్ అంకిత్

- పెండింగ్ నోటీసుల డెలివరీని తక్షణమే పూర్తి చేయాలి
- బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి అవసరమైన పత్రాలను సేకరించాలి

భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 3 జనంసాక్షి
జిల్లాలో ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న నోటీసుల డెలివరీ, పత్రాల సేకరణ, ఫామ్-6, 7, 8 దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, తహసీల్దార్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 5,858 నోటీసులు సర్వ్ చేయాల్సి ఉండగా, ఐదు రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న 132 నోటీసులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. నోటీసుల డెలివరీలో భద్రాచలం, పాల్వంచ, మణుగూరు, పినపాక, అశ్వారావుపేట ప్రాంతాల్లో పెండెన్సీపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. భద్రాచలంలో 1,260, పాల్వంచలో 872, మణుగూరులో 716, పినపాక పరిధిలో 804, అశ్వారావుపేటలో 504 నోటీసులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు వివరించారు. భద్రాచలంలో పెండింగ్ సంఖ్య అధికంగా ఉన్నందున ప్రత్యేక దృష్టి సారించి నోటీసుల డెలివరీని వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి అవసరమైన పత్రాలను సేకరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నోటీసులు అందని ఓటర్లను క్షేత్రస్థాయిలో పునఃసంధర్శించి, అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పత్రాలు అందుబాటులో లేని ఓటర్లకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని, పేదలు, నిరక్షరాస్యులు, బలహీన వర్గాలకు చెందిన అర్హులైన ఓటర్లు ప్రక్రియలో నష్టపోకుండా ప్రత్యేక సహకారం అందించాలని ఆదేశించారు. అవసరమైన



చోట హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు సహాయం అందించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లను అనవసరంగా కార్యాలయాలకు పిలిపించకుండా, బీఎల్ఓలు క్షేత్రస్థాయిలోనే అవసరమైన వివరాలు, పత్రాలను సేకరించాలని కలెక్టర్ సూచించారు. భౌతిక హియరింగ్స్ నిర్వహించకుండా ఎన్నికల సంఘం సూచించిన విధానాలను మాత్రమే అనుసరించాలని, అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన ప్రక్రియను ఆన్‌లైన్ విధానంలో చేపట్టాలని తెలిపారు. ఎంత ప్రయత్నం చేసినప్పటికీ సంబంధిత ఓటర్ అందుబాటు లోకి రాని సందర్భాల్లో

# మర్రిగూడలో ఎంపీడీవో ఇష్టారాజ్యం!

ఈ వ్యవహారంలో ఓ మహిళా కార్యదర్శి తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారనే సమాచారం కలకలం రేపుతోంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, ఆరోపణలపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది. మహిళా కార్యదర్శి సమస్యపై మహిళా కమిషన్‌ను ఆశ్రయించనున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది.

**అధికారికి రాజకీయ అండ ఎందుకు?**

మండల అధికారి వ్యవహారశైలిపై విమర్శలు, సర్పంచులు మరియు కార్యదర్శుల అభ్యంతరాలు వినిపిస్తున్నప్పటికీ, ఓ అధికార పార్టీ నాయకుడు సంబంధిత అధికారికి మద్దతుగా నిలుస్తున్నారనే ప్రచారం స్థానికంగా ప్రశ్నలకు తావిస్తోంది. గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆరోపణల నేపథ్యంలో, సమస్యలను పరిష్కరించాల్సిన నాయకత్వం అధికారికి అండగా నిలుస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. సదరు నాయకుడికి త్వరలో నామినేటెడ్ పదవి దక్కవచ్చనే ప్రచారం కూడా సాగుతోంది. ప్రజాప్రతినిధుల అభ్యంతరాలు, అధికారుల పనితీరుపై ఆరోపణలు ఉన్న సమయంలో ఈ ప్రచారం మరింత చర్చకు దారితీస్తోంది. అయితే నామినేటెడ్ పదవికి సంబంధించిన సమాచారం అధికారికంగా ధ్రువీకరించబడలేదు. ఈ నేపథ్యంలో సంబంధిత నాయకుడు, అధికారుల వివరణలు కీలకంగా మారాయి.

**లక్షల్లో అవకతవకలు పై ఆరోపణలు!**

మండల పరిషత్ కార్యాలయంలో సుమారు రూ.15 లక్షల మేర ఆర్థిక అవకతవకలు జరిగాయనే ఆరోపణలు కూడా తెరపైకి వస్తున్నాయి. సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన వివరాలు, నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ ఆరోపణల్లో వాస్తవాలెంత? నిధుల వినియోగంలో ఏమైనా అక్రమాలు జరిగాయా? అనే ప్రశ్నలకు సంబంధిత రికార్డులు, అధికారిక విచారణ ద్వారానే సమాధానం లభించాల్సి ఉంది. ఆర్టీఐ సమాచారాన్ని సిద్ధం చేసే విషయంలో ఇటీవల పదవీ విరమణ చేసిన ఉద్యోగిని తిరిగి పిలిపించి సమాచారం తయారు చేయించారనే ప్రచారం కార్యాలయ పనితీరుపై అనుమానాలను రేకెత్తిస్తోంది. ఈ అంశంపై కూడా ఉన్నతాధికారులు పరిశీలన చేపట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఎమ్మెల్యే దృష్టికి వెళ్లాయా?**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి ఈ వివాదాలన్నీ వెళ్లాయా? వెళ్లి ఉంటే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చకు వస్తున్నాయి. ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్న సమస్యలపై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించి వాస్తవాలను తెలుసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఫిర్యాదులపై విచారణ జరిపి, తప్పు చేసినట్లు తేలిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది.

**18 గ్రామపంచాయతీల పాలనపై ప్రభావం పడుతోందా?**

మండల పరిషత్ కార్యాలయం అనేది గ్రామపంచాయతీలకు పరిపాలనా పరంగా కీలకమైన కేంద్రం. అలాంటి కార్యాలయంలో అధికారుల వ్యవహారశైలి, ప్రజాప్రతినిధులతో సమన్వయం, కార్యదర్శుల సమస్యల పరిష్కారం సజావుగా సాగాల్సి ఉంటుంది. కానీ తరచూ వివాదాలు తెరపైకి వస్తున్నాయనే ఆరోపణలు మండల పరిపాలనపై చర్చకు దారితీస్తున్నాయి. సర్పంచుల ఫిర్యాదులు, కార్యదర్శులపై వేధింపుల ఆరోపణలు, ఆర్థిక అవకతవకల అంశాలపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపడతారా? రాజకీయ మద్దతు ఉందనే ప్రచారంపై స్పష్టత వస్తుందా? 18 గ్రామపంచాయతీల సమస్యలకు పరిష్కారం లభిస్తుందా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.మండల ప్రజలకు సమాధానాలు కావాలి. ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి, వాస్తవాలను ప్రజల ముందుంచాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి : కలెక్టర్ అంకిత్

బీఎల్ఓలు చేసిన ప్రయత్నాలను రికార్డు చేయాలని, నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పలుమార్లు ప్రయత్నించినా ఓటర్‌ను గుర్తించడం లేదా సంప్రదించడం సాధ్యం కాని సందర్భాల్లో నిబంధనల ప్రకారంస్పీకింగ్ ఆర్డర్ జారీ చేసి కేసులను పరిష్కరించాలని సూచించారు.

## జాతిపిత గాంధీ సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకం

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల్లో అగ్రగణ్యుడైన మహాత్మా గాంధీజీ సత్యాగ్రహం, అహింసాయుత పోరాటం ద్వారా భారతదేశ స్వాతంత్ర్య సాధనకు మార్గం సుగమం చేశారని తెలిపారు. గాంధీజీ చూపిన ఆలోచనలు, సిద్ధాంతాలు కేవలం భారతదేశానికే కాకుండా ప్రపంచానికే మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు . గాంధీజీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరిస్తే సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని అన్నారు.గాంధీజీ బోధనలు నేటి యువతకు ఎంతో ప్రేరణనిస్తాయని కలెక్టర్ అన్నారు . క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. తమ వృత్తి, వ్యక్తిగత జీవితం, సామాజిక బాధ్యతల్లో గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ అన్నారు. స్వచ్ఛత, పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా భావించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రజాసేవలో పారదర్శకత, జవాబుదారీతనం, మానవతా విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గాంధీజీ జీవితం, ఆయన ఆచరించిన విలువలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. యువత గాంధీజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సీపీఓ సునీత, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి అనూష, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జింకలగూడెంలో పోలీసుల కార్డెన్ సెర్చ్..

### 40 వాహనాలు సీజ్.. అనుమానితులపై ఆరా..

**బూర్గంపహాడ్ అక్టోబరు 02 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పాల్వంచ డీఎస్పీ సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లవారుజామున బూర్గంపహాడ్ మండలం జింకలగూడెం గ్రామంలో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటినీ తనిఖీ చేసి అనుమానిత వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలపై ఆరా తీశారు.తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 40 వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. డాగ్ స్క్వాడ్‌తో పాటు భారీగా పోలీసు సిబ్బంది పాల్గొని గ్రామంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ సతీష్ మాట్లాడుతూ గ్రామాల్లో గంజాయి సేవించడం, అక్రమ రవాణా, పశువుల అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే చేతబడి, బాణామతి వంటి మూఢనమ్మకాల ను నమ్మవద్దని, వాటి పేరుతో ఎవరినీ హింసించవద్దని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, డ్రైవింగ్ సమయంలో హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ తనిఖీల్లో పాల్వంచ సీఐ సతీష్, బూర్గంపహాడ్ ఎస్ఐలు ప్రసాద్, నాగభిక్షం, రామ్మూర్తి, పాల్వంచ టౌన్ ఎస్ఐలు నాగరాజు, విజయ, పాల్వంచ రూరల్ ఎస్ఐ సురేష్, ములకలపల్లి ఎస్ఐ మధు ప్రసాద్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.





## గాంధీజీ అడుగుజాడల్లో

# నడవడం అందరి బాధ్యత

### కలెక్టర్ దివాకర టిఎస్

అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అహింస, సత్యం అనే ఆయుధాలతో భారత స్వాతంత్ర్య సంగ్రామాన్ని నడిపించి, ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు కాలాతీతమైనవని, నేటి సమాజానికి ఆయన మార్గదర్శకత్వం ఎంతో అవసరమని అన్నారు. చెడును నిరోధిస్తూ, శాంతియుత మార్గంలో లక్ష్యాలను సాధించవచ్చని గాంధీజీ తన జీవితం ద్వారా నిరూపించారని పేర్కొన్నారు.గాంధీజీ కలలు కనిన గ్రామ స్వరాజ్యం, పారిశుద్ధ్యం (స్వచ్ఛత) సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి రామూర్తి, గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఫిరంగి, ఉప కోశాధికారి వేలాద్రి, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో జత ఎద్దులు మృతి

### రూ.4 లక్షల నష్టం




సుమారు రూ.4 లక్షల వరకు ఉంటుందని, వ్యవసాయానికి ఆసరాగా ఉన్న ఎద్దులను కోల్పోవడంతో తీవ్రంగా నష్టపోయానని వెంకట్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కొమగోని స్వాతి నాగరాజు బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వ పరంగా తగిన నష్టపరిహారం అందేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యుత్ ప్రమాదంలో ఎద్దులను కోల్పోయి రోడ్డున పడ్డ బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం, సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## 8వ డివిజన్‌లో బీఆర్ఎస్ నేత భూక్యా అశోక్ ఆధ్వర్యంలో పర్యటన

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ

**ఖమ్మం, (జనంసాక్షి) :**

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపడమే లక్ష్యంగా నగరంలోని 8వ డివిజన్ పరిధి గోపాలపురం ఎల్‌బీ నగర్-2లో శుక్రవారం 'ప్రతి గడపకు ? ప్రజా పలకరింపు' కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుడు భూక్యా అశోక్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కాలనీలోని ఇంటింటికీ వెళ్లి స్థానికులతో మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా భూక్యా అశోక్ మాట్లాడుతూ.. గతంలో మాజీ మంత్రి

## ప్రతి గడపకూ

# ప్రజా పలకరింపు

పువ్వాడ అజయ్‌కుమార్ నియోజకవర్గంతో పాటు నగరంలో విస్తృతంగా పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని గుర్తుచేశారు. ఉదయమే సైకిల్‌పై డివిజన్లలో కలియదిరుగుతూ అధికారులను అప్రమత్తం చేసి పారిశుద్ధ్యం, వీధిదీపాలు, సెంట్రల్ లైటింగ్, వాక్‌వేల వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిచ్చారని పేర్కొన్నారు. ఆయన బాటలోనే నడుస్తూ ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాలనీలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో దోమలు పెరిగి జ్వరాల బారిన పడుతున్నామని స్థానికులు నాయకుల దృష్టికి



తెచ్చారు. రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాల సమస్యలను వివరించారు. ప్రజల విజ్ఞప్తులను నమోదు చేసుకున్న నాయకులు.. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేలా చూస్తామని భరోసా ఇచ్చారు. తమ సమస్యలపై స్పందిస్తున్న నాయకులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశసేవకు ప్రతిరూపం లాల్ బహదూర్ శాస్త్రి

## 31వ వార్డు బంజారాహిల్స్‌లో ఘనంగా జయంతి వేడుకలు

**భువనగిరి, అక్టోబర్ 2 (జనం సాక్షి)**



దేశసేవ, నిజాయితీ, క్రమశిక్షణ, నిరాడంబరతకు ప్రతీకగా నిలిచిన మాజీ ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను భువనగిరి పట్టణంలోని 31వ వార్డు బంజారాహిల్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్ పాల్గొని శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశం కోసం ఆయన అందించిన సేవలను, ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయన చూపిన నిబద్ధతను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ అత్యంత నిరాడంబరమైన జీవనాన్ని కొనసాగిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలిచిన మహనీయుడు లాల్ బహదూర్ శాస్త్రి అని అన్నారు. దేశ సమగ్రత, అభివృద్ధి, ప్రజాసేవ పట్ల ఆయన చూపిన నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో సైనికులు, రైతుల్లో స్ఫూర్తిని నింపుతూ శాస్త్రి ఇచ్చిన "జై జవాన్.. జై కిసాన్" నినాదం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. దేశ సరిహద్దులను కాపాడే జవాన్లతో పాటు దేశానికి అన్నం పెట్టే రైతుల సేవలను సమానంగా గౌరవించిన దూరదృష్టి కలిగిన నాయకుడు శాస్త్రి అని కొనియాడారు.నేటి యువత లాల్ బహదూర్ శాస్త్రి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నిజాయితీ, క్రమశిక్షణ, దేశభక్తి, ప్రజాసేవ వంటి విలువలను ఆచరణలో పెట్టాలని కౌన్సిలర్ పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారంతా శాస్త్రికి ఘనంగా నివాళులర్పించి ఆయన ఆశయాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు బానోతు సోమయ్య, బానోతు సంతోష్, మన్సూర్, వల్లమ్దాసు రాము, జగదీశ్, సాంబయ్య, సతీష్ నాయక్, బానోతు అనూషా, బానోతు జ్యోతి, ధనమ్మ, లలిత, పావని, రమా, రంజిత్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

### గుర్రంపోడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**గుర్రంపోడు, అక్టోబర్ 2(జనంసాక్షి)**



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బొమ్ము శ్రీనివాస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులతో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ..మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన కృషిని గురించి కొనియాడారు. సమాజంలోని అందరూ మహాత్ముని అడుగుజాడల్లో నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చనమల్ల యాదవ రెడ్డి, దేవరకొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తగుళ్ల సర్వయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు జాల చిన్న సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కుప్ప అమరేందర్ గౌడ్, వెలుగు యాదయ్య, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న, కుప్ప ఎల్లేష్ గౌడ్, కన్నెబోయిన సత్తయ్య,సీతా భగవంతు, వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మహాత్మా గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆర్యవైశ్య సంఘం పి.ఏ.పల్లి మండల అధ్యక్షులు మిర్యాల రామయ్య అన్నారు.గాంధీ జయంతి సందర్భంగా గురువారం పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **పి.ఏ.పల్లి, జనంసాక్షి**

# రిటైర్డ్ ఉపాధ్యాయునికి సన్మానం

**కనగల్లు, అక్టోబర్ 2 (జనం సాక్షి)**

దోరేపల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా సుదీర్ఘకాలం ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తూ ఉద్యోగ విరామన పొందిన ఇదు కూళ్ల వెంకటేశ్వర గుప్త ను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దోరేపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ అయితగోని యాదయ్య గౌడ్ గ్రామస్తులతో కలిసిశాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదయ్య గౌడ్ మాట్లాడుతూ బడీ ఈడు పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేయడమే కాకుండా వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యా బోధనలు చేశాడని, విద్యార్థి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించాడని, పదవ తరగతి ఫలితాలలో ప్రణాళిక బద్ధగా చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చునని వారికి సలహాలు సూచనలు చేసేవాడని గుర్తు చేశారు.



# గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దాం

## గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలు



**చిట్యాల, అక్టోబర్ 02(జనం సాక్షి):**

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి, పిట్టంపల్లి, చిన్నకాపర్తి, వేంబాయి గ్రామాలలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్దకాపర్తిలో సర్పంచ్ కాటం వెంకటేశం, పిట్టంపల్లిలో సర్పంచ్ అందె అండాలు రాములు, చిన్నకాపర్తిలో సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్, వేంబాయిలో సర్పంచ్ గునుగంటి అలివేలు వెంకన్న గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనకు ప్రతి గ్రామం పరిశుభ్రత, స్వావలంబన దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి గ్రామ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, అదే మహాత్ముని ఆశయాలకు నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ సెక్రటరీలు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు ఆయా గ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# నిరుపేదలకు సేవ చేయడంలోనే నిజమైన ఆనందం

### గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు

**చండూరు, అక్టోబర్ 2 (జనంసాక్షి)**

నిరుపేదలకు అండగా నిలిచి, వారి ముఖాల్లో చిరునవ్వులు చూడటమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చండూరులోని గాంధీజీ విద్యాసంస్థల ప్రాంగణంలో 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి విలువైన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.2024 జనవరి 1న ప్రారంభించిన ఈ సేవా కార్యక్రమం ద్వారా వరుసగా 33 నెలలుగా సుమారు రూ.15 లక్షల విలువైన సరుకులను పేదలకు అందించినట్లు తెలిపారు. తమ జీవితాంతం నిరుపేదలకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని కోడి శ్రీనివాసులు దంపతులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, కటకం రమేష్ మాట్లాడుతూ.. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, లక్ష్మీ దంపతులను ఆదర్శంగా తీసుకొని కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఖలీల్, కల్లెట్ల చంద్రకళ మారయ్య, షరీఫ్, పురోహితులు ప్రవీణ్ శర్మ, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, బోడ విజయ్, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**హాలియా జనం సాక్షిఅక్టోబర్ 2**



అహింసను ఆయుధంగా. సత్యమే మార్గంగా చేసుకొని కోట్లాది భారతీయులు స్వాతంత్ర స్ఫూర్తిని కలిగించిన మహోన్నత వ్యక్తి జాతిపిత గాంధీ అని. ఆలియా ఐదో వార్డ్ కౌన్సిలర్ చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్ హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచుకొండ ప్రభాకర్ అన్నారు. హాలియాలో శుక్రవారం గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువత గాంధీజీని ఆదర్శంగా తీసుకొని గాంధీజీ బాటలో నడవాలి అన్నారు ఈ కార్యక్రమంలో మిట్టపల్లి వాసులు. చీదళ్ళ లింగయ్య . వీరమళ్ళ కృష్ణయ్య ఊరు వేణు తేలపోలు శేఖర్ కొండూరు వెంకటేశ్వర్లు కొండూరు గణేష్. మంచుకొండ వెంకటేశ్వర్లు రేపాల వెంకన్న ఖ శ్రీను చిట్టిపోలు శ్రీనివాసులు. వాసవి వనిత క్లబ్ సభ్యులు నిర్మల దేవి వెంకటేశం కేసా శేఖర్ తదితరులు పాల్గొన్నారు





జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా గాంధీ జయంతి వేడుకలు

అర్వపల్లితో పాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శుక్రవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. మండల పరిషత్, పీహెచ్‌సీ, స్థానిక గ్రామ పంచాయతి కార్యాలయాల్లో ఎంపీడీఓ రూసీ, డాక్టర్ నగేష్, సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ లు గాంధీ చిత్రపటాలకు నివాళులర్పించారు. అన్ని గ్రామాల్లో కూడా సర్పంచులు గాంధీ జయంతి వేడుకలను జరిపారు.

## పంతంగి గ్రామపంచాయతీలో ఘనంగా గాంధీ జయంతి
## వికసిత్ భారత్ ప్లాన్‌పై గ్రామసభ



**చౌటుప్పల్ అక్టోబర్ 2 (జనం సాక్షి)**
మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మండలంలోని పంతంగి గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కాకి శ్రీలత సుందర్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభను నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాకి శ్రీలత సుందర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ గ్రామపంచాయతీ ప్లాన్ (విజిబిపిపి) 2027-28 లో భాగంగా గ్రామ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక తీర్మానాలను ఈ గ్రామసభలో ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాబోయే ప్రణాళికలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోఉప సర్పంచ్ బోయ సదానందం, పంచాయతీ కార్యదర్శి కె. పద్మజ,గ్రామవార్డు సభ్యులు గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి

**కనగల్లు అక్టోబర్ 2 (జనంసాక్షి)**
స్వాతంత్ర సమరయోధుడు, అహింస వాది, మహాత్మా గాంధీ 157 వ జయంతిని కనగల్ మండల కేంద్రంలో న్యూ కంబాల శివ లీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సామాజిక సేవకురాలు కంబాల శివ లీల, కంట్రోలర్ మట్టపల్లి వెంకటేశ్వర్లు, గోగు వెంకన్న, మమత, లక్ష్మమ్మ, రాధా, జ్యోతి, తదితరులు ఉన్నారు.



# గాంధీజీ ఆశయాలతో గ్రామాభివృద్ధికి బాటలు

## నీటి నిల్వ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి : సర్పంచ్ ఇంద్రాల అంజయ్య

**ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి అక్టోబర్ (02)**



గాంధీజీ ఆశయాలతో ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి బాటలు వేయాలని సర్పంచ్ ఇంద్రాల అంజయ్య అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వి.బి.జి. రామ్‌జీ (ఎఃఉ ఖీంఓ ఉ) ద్వారా నీటి సంరక్షణ, నీటి నిల్వ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఫార్మ్ పాండ్స్, ఇంకుడు గుంతలు, కుంటల పునరుద్ధరణ, కాలువల అభివృద్ధి వంటి పనులను చేపట్టాలని సూచించారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామానికి శాశ్వత ఆస్తులు, నీటి వనరులు కల్పించడంతో పాటు ప్రతి కుటుంబానికి 125 రోజుల పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంజాల రామకృష్ణ గౌడ్, వార్డు సభ్యురాలు ఇంద్రాల అనసూర్య, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, గ్రామ కార్యదర్శి టి. బాలరాజు, క్షేత్ర సహాయకురాలు బోడ రేణుక, పంచాయతీ, ఉపాధి హామీ సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




సూర్యాపేటలో ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు










## గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి
## ఆర్యవైశ్య రాజకీయ వైస్ చైర్మన్, తాటికొండ



**తుంగతుర్తి అక్టోబర్ 2 (జనం సాక్షి)**
మాత్మ గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆర్యవైశ్య జిల్లా రాజకీయ వైస్ చైర్మన్ తాటికొండ సీతయ్య అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ విగ్రహం వద్ద, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల అధ్యక్షుడు ఈగ నాగన్న ఆధ్వర్యంలో, గాంధీ విగ్రహానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో, ప్రజలను ఏకం చేసి, తన ప్రాణాలను ప్రాణంగా పెట్టి, స్వాతంత్ర సంపాదనలో అమరుడైన జాతిపిత మహాత్మా గాంధీ నేనని కొనియాడారు, ఆయన ఆశయాలు సాధనలో, ఆర్యవైశ్యులు, ప్రజలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండారు దయాకర్, ఈగ లక్ష్మయ్య ,తల్లాడ కేదారి ఓరిగంటి శ్రీనివాస్, కోశాధికారి మాసెట్టి వెంకన్న ఓరుగంటి అశోక్, గుమ్మడవెల్లి శ్రీనివాస, బండారు నాగన్న, బండారు వినయ్,తల్లాడ శ్రీను, తాళ్ల పెల్లి సోమన్న, సామా వెంకన్న, తోట సత్యనారాయణ కమటాల సత్యనారాయణ తల్లాడ బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు

**తుర్కపల్లి,అక్టోబర్ 2 (జనంసాక్షి)**
తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం తో పాటు, అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దేశ స్వతంత్ర పోరాటంలో ఆయన చేసిన సేవలను కొనియాడుతూ, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ దేవేందర్, కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్, భాగ్యమ్మ ,కంప్యూటర్ ఆపరేటర్లు ఇమ్రాన్ ,లక్ష్మి ప్రసన్న,,పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు
## నిర్వహించిన సిపిఐ పార్టీ



**చింతలపాలెం(జనంసాక్షి)**
ఆర్ఎస్ఎస్ బిజెపి పాలనలో పెరుగుతున్న మతపరమైన విభజన మరియు పోలరైజేషన్లకు నిరసనగా గాంధీ జయంతి అయిన అక్టోబర్ రెండవ తేదీని మతసామరస్య దినోత్సవంగా నిర్వహించడం జరిగింది. మహాత్మా గాంధీ158వ జయంతి సందర్భంగా శుక్రవారం చింతలపాలెం లో గాంధీజీ ఫోటోకి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింస,శాంతి మార్గాలను ఆయుధాలుగా చేసుకుని దేశ స్వాతం త్రం కోసం పోరాడారని కొనియాడారు. సామాన్య ప్రజలను స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వాములను చేసి వారిలో ఐక్యతను పెంపొందించిన మహనీయుడు గాంధీజీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ మండల కార్యదర్శి చింతిరాల రవి,మండల నాయకులు చిత్తలూరి వీరబాబు, రామారావు, తోకల సైదులు,చింతల కృష్ణ,సాయి దుర్గారావు తిరుపతిరావు,గోపి, మద్దూర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,నరసయ్య, అనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

హాలియా జనం సాక్షి అక్టోబర్ 2
జర్నలిస్టు సమస్యలు పరిష్కరించాలని Tuwj(iju) రాష్ట్ర సంఘం పిలుపు మేరకు. హాలియాలో ప్రింటు ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో వి న్నూతంగా గాంధీ విగ్రహానికి మెమొండ్రం సమర్పించి తహసిల్దార్ కార్యాలయంలో జర్నలిస్టు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

# గాంధీ జయంతి సందర్భంగా సర్వమత ప్రార్థనలు

## సింగరేణి స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

**భద్రాద్రి కొత్తగూడెం /సెప్టెంబర్ 3 /జనం సాక్షి**

మన జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతి సందర్భంగా సింగరేణి డిస్ట్రిక్ అసోషియేషన్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్, చిల్డ్రన్స్ పార్క్ నందు భారత దేశ సర్వమానవాళి శాంతిని కాంక్షిస్తూ ఉదయం 8.30 గంటలకు సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఒ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ కమిషనర్ శ్రీ బి.శివ కేశవ రావు గారు హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఒ సింగరేణి కాలరీస్ డిస్ట్రిట్ కమిషనర్ శ్రీ బి.శివ కేశవ రావుమాట్లాడుతూ ప్రతీ ఏడాది అక్టోబర్ 2 న మహాత్మా గాంధీ గారి జయంతి సంధర్భముగా సింగరేణి డిస్ట్రిక్ అసోషియేషన్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యం లో సర్వమత ప్రార్ధనలు జరుపుకోవటం చాలా సంతోషం అని మహాత్మా గాంధీ గారి కలల ను సాకారం చేసే విధముగా ఇకమత్యం తో జాతి, కుల భేదాలు లేకుండా కలసి మెలసి ఉండాలని, అహింసా మరియు సేవా భావాన్ని ప్రతి ఒక్కరూ పాటిస్తూ ఆ మహానుభావుని కలలను సాకారం చేయాలని కోరారు. అనంతరం సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్, చిల్డ్రన్స్ పార్క్ నుండి సూపర్ బజార్ 3 టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వరకు రెంజర్ టీం లీడర్లు గైడ్ కెప్టెన్లు రోవర్స్, స్కౌట్స్ మరియు వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్ధుల తో కలసి ర్యాలీ నిర్వహించి మహాత్మా గాంధీ గారి విగ్రహానికి పులమాలలతో మరియు పూలతో ఘనముగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఒ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ కమిషనర్ శ్రీ బి.శివ కేశవ రావు,డి.వై. పిఎం కే.శివ కుమార్, సీనియర్ పిఓ ఒ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ కమిషనర్ మండల శ్రీనివాస్ గారితో పాటు వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్, బిఎస్‌జి కొ ఆర్డినేటర్ పి.సాయి నిరంజన్, సీనియర్ రోవర్ స్కౌట్ లీడర్లు కొమరయ్య, వి.వెంకట స్వామి, ఎల్.గోపాల కృష్ణయ్య, రామ స్వామి, భాగం శ్రీనివాస రావు, స్కౌట్ మాస్టర్లు, రోవర్ స్కౌట్ లీడర్లు,రెంజర్ టీం లీడర్లు, గైడ్ కెప్టెన్లు రోవర్స్,స్కౌట్స్ మరియు వివిధ పాఠశాలల విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.





# సత్యం, అహింసే గాంధీజీ చూపిన మార్గం

## - రెడ్‌క్రాస్ భవన్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**భద్రాచలం అక్టోబరు 02 (జనంసాక్షి)**

భద్రాచలం పట్టణంలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భవన్‌లో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు, వైస్ చైర్మన్ చల్లగుల్ల నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన పాత్ర చిరస్మరణీయమన్నారు. సత్యం, అహింస మార్గాల్లో గాంధీజీ సాగించిన పోరాటం దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిందని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలు, మార్గాలు నేటి సమాజానికి సైతం ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తోటమల్ల బాలయోగి, సభ్యులు బీబీజీ తిలక్, జక్కం ప్రసాద్, నర్సింగ్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



## గొల్లపల్లిలో మహాత్మా గాంధీ కి ఘన నివాళులు

టేకులపల్లి, అక్టోబర్ 2(జనంసాక్షి):

టేకులపల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామపంచాయతీ లో మహాత్మ గాంధీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గొల్లపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నల్లమాసు శంకర్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో సర్పంచ్ కోరం సుజాత కుమారస్వామి, బుర్ర శంకర్రావు, యాసారపు మహేష్, వల్లాల రవి కుమార్, వల్లాల కృష్ణ, యాసారపు రాజేందర్,మాజీ సర్పంచ్ లావుడియా శంకర్, బండి రాజేష్ లావుడియా సురేష్, బూరగాని గౌరయ్య, ఉప్పల వాసు, కక్కర్ల నరసింహారావు, లావణ్య, బాలకృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ, శాస్త్రి ఆశయాలు స్ఫూర్తిదాయకం

### - ఎంవీఐ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు

**భద్రాచలం అక్టోబరు 02 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని భద్రాచలం మోటార్ వాహన తనిఖీ అధికారి సంగం వెంకట పుల్లయ్య అన్నారు. శుక్రవారం భద్రాచలం మోటార్ వాహన తనిఖీ అధికారి కార్యాలయంలో గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంగం వెంకట పుల్లయ్య వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చేసిన సేవలు, ఆయన పాటించిన విలువలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి దేశ సేవ, నిరాడంబర జీవనం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



### ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

### గ్రామాలలో వికసిత్ గ్రామపంచాయతీల ప్రణాళికలు

**నూతనకల్ అక్టోబర్ 2( జనంసాక్షి)**



మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీలు, మండల కార్యాలయాలలో గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ నూతనకల్లో వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక గ్రామ పంచాయతీ వనరులను పటం గీసి చూపించటం జరిగింది. 2026-27 సంవత్సరానికి గాను రూపకల్పనలో భాగంగా నిర్వహించారు. వీబీజీ రామ్ జి పనులను వివరణ జలసిరి పనులు గ్రామ సభలో గ్రామ ప్రజల అవసరాలు ప్రాథమిక సమస్యలు మౌలిక సదుపాయాలు అభివృద్ధి త్రాగునీరు పారిశుధ్యం ఉపాధి బాలల సంక్షేమ గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను ప్రజల భాగస్వామ్యంతో అవసరాల ప్రాధాన్యత ఆధారంగా గుర్తించి గ్రామపంచాయతీకి భవిష్యత్తు అభివృద్ధికి అవసరమైన వనరులను సమన్వయం చేసుకొని సమగ్ర ప్రణాళిక రూపొందించి కార్యాచరణ ప్రణాళికలు తీర్మానాల రూపంలో పై అధికారులకు నివేదించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, సర్పంచ్ మహేశ్వర మల్లికార్జున్, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి ఎంపీవో, ఏపీఓ శ్రీరాములు ఆర్డబ్ల్యూఎస్ డీఈ రమేష్ ఏఈ ఉదయకుమార్ సభ్యులు,గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి వికసి పంచాయతీ ప్రణాళికలు పనుల గుర్తింపు కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలతోనే శాంతి సామరస్యాల సాధన

**- భారతీయులందరినీ ఒక తాటిపై నడిపిన మహోన్నత వ్యక్తి బాపూజీ.**

**- సబ్‌కలెక్టర్ మృనాల్ శ్రేష్ట**

**భద్రాచలం అక్టోబరు 02 (జనంసాక్షి)**

సత్యం, అహింస, శాంతి, సహనంతో భారతీయులందరినీ ఒక తాటిపై నడిపించి స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపిన మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని భద్రాచలం సబ్‌కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు. మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా శుక్రవారం సబ్‌కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ.. "ఐకమత్యమే మహాబలం.. అహింసే పరమ ధర్మం" అనే సిద్ధాంతాలతో గాంధీజీ బ్రిటిష్ పాలకులను శాంతియుత మార్గంలో ఎదుర్కొన్నారని తెలిపారు. 1930లో పూర్ణ స్వరాజ్య సాధనలో భాగంగా చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల్లో స్ఫూర్తిని నింపిందన్నారు. దక్షిణాఫ్రికాలో వివక్ష, అణచివేతకు వ్యతిరేకంగా గాంధీజీ సత్యాగ్రహ మార్గాన్ని అవలంబించి, అనంతరం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి అహింసను ప్రధాన ఆయుధంగా మలిచారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకుని శాంతి, సామరస్యాల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఏవో భగవాన్ రెడ్డితో పాటు సబ్‌కలెక్టర్ కార్యాలయంలోని వివిధ విభాగాల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మండలంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**ఆళ్లపల్లి అక్టోబర్ 2(జనంసాక్షి)**

మండల కేంద్రంలో మాత్మ గాంధీ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేసిమండలవ్యాప్తంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాతం శ్రీకాంత్ మాట్లాడుతూ మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించడం ప్రముఖ రాజకీయ నాయకులు ప్రజలు అధికారులు తదితరులు హాజరు కావడం మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు పలు గ్రామపంచాయతీల్లో. ప్రజాప్రతినిధులు, అధికారులుగ్రామస్తులు గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మర్కోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుతారి రమాదేవి, ఉపసర్పంచ్ వగలబోయిన సతీష్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించటం జరిగిందని తెలిపారు గాంధీజీ దేశానికి అందించిన సేవలు,సత్యం, అహింసా సిద్ధాంతాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని గాంధీజీ కలలుగన్న స్వచ్ఛ భారత సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.



**మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ట గాంధీజీ ఆశయాలలో నడుద్దాం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్**

గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది,అంగన్వాడీ వర్కర్లు,ఆశా వర్కర్లు,నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**మధిరలో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం**

మధిర, అక్టోబర్ 2 (జనంసాక్షి):
జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) నాయకులు డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం మధిరలో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో మధిర ఎస్సీ కాలనీలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్, ఆరోగ్య భద్రత, ఉచిత వైద్యం, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుతామని తెలిపారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను నివారించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి పాగి బాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు శ్రీ రామోజీ యోగేష్, పార్శపు అరుణ్ సీనియర్ జర్నలిస్టులు రావిరాల శశి కుమార్ సుంకర సీతారాం, నాళ్ల శ్రీనివాసరావు దుబాసి రాజేష్ , వేములకొండ రాము, వేముల నవీన్, రావూరి కృష్ణ ప్రసాద్, పల్లపోతు ప్రసాద్ రావు, తలారి రమేష్, మిరియాల నరేష్, లిక్కిరవి, పబ్బతి జగదీష్ కోనా నరసింహారావు, చారు గుండ్ల లక్ష్మీనరసింహారావు, కోటా వెంకట్, వేల్పుల రామారావు, ఇరుగు పుల్లారావు మంద అశోక్, తాళ్లూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.





**గాంధీ జయంతిని మతసామరస్య దినోత్సవంగా జరపాలి**

**సీపీఐ నేత బెజవాడ రవిబాబు డిమాండ్**

మధిర, అక్టోబర్ 2 (జనంసాక్షి):
దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని ప్రభుత్వాలు మతసామరస్య దినోత్సవంగా నిర్వహించాలని సీపీఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని మధిర పట్టణంలో ఉన్నా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీని అవమానించేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రస్తుతం దేశంలో మతోన్మాదాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి వ్యతిరేకంగా లౌకికవాద శక్తులన్నీ ఐక్యమై, అహింసా మార్గంలో స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మధిర మండల కార్యవర్గ సభ్యులు మంగళగిరి రామానుజన్, చెరుకూరి వెంకటేశ్వరరావు, ఆటో యూనియన్ నాయకులు బుజ్జి, అక్కులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాలే ప్రజాపాలనకు స్ఫూర్తి

**మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు**



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 2 (జనంసాక్షి):** సత్యం, అహింస, శాంతి, సామాజిక న్యాయం, సమానత్వం వంటి మహాత్మా గాంధీ ఆశయాలే ప్రజాపాలన కు స్ఫూర్తిదాయకమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి అన్నారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతోందని పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం ఖమ్మం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి దయాకర్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకమన్నారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌బాబు, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిషోర్‌నాయక్, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ మహమ్మద్ రజాక్, మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, నాయకులు కోసూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



**చంద్రుగొండలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు**

**మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు**

చంద్రుగొండ, అక్టోబర్ 2 (జనం సాక్షి):
మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని చంద్రుగొండ బస్టాండ్ వద్ద గాంధీజీ విగ్రహానికి పలువురు నాయకులు, ప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మండల వాసవి క్లబ్ అధ్యక్షులు వి.ఎన్. కుక్కడపు నాగేశ్వరరావు, మహాసభ మండల అధ్యక్షులు సుగ్గల బాబు, సెక్రెటరీ కోదుమూరి సత్యనారాయణ తదితరులు పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా "మహాత్మా గాంధీకి జై" అంటూ నినాదాలు చేశారు. గాంధీజీ ఆశయాలు, సత్యం, అహింస మార్గాలు సమాజానికి ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దాం

**సర్పంచ్ అరిగెల అలివేలు**

పినపాక, అక్టోబర్ 02(జనం సాక్షి):
భారత స్వాతంత్ర ఉద్యమంలో కీలక నాయకుడిగా, అహింసా తత్వానికి మార్గదర్శకుడిగా మహాత్మా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని పినపాక మండల కేంద్రంలోని మోహన్ దాస్ కరంచంద్ గాంధీ విగ్రహానికి స్థానిక సర్పంచ్ అరిగెల అలివేలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ యువత ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ అరిగేల అలివేలు మాట్లాడుతూ గాంధీజీ జయంతి రోజున ఐక్యరాజ్యసమితి అహింసా దినోత్సవం గా ప్రకటించడం జరిగిందని జాతీయ పితామహుడుగా అభివర్ణించిన గాంధీ జయంతిని జరుపుకోవడం గర్వకారణంగా ఉందని అన్నారు. గాంధీజీ ఆశయాలను, బ్రిటిష్ వలస పాలకుల నుండి భారతదేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన విజయ పోరాటాన్ని ప్రతి ఒక్క పౌరుడు ఆదర్శంగా తీసుకొని సమాజానికి తన వంతు బాధ్యతగా మహాత్మా గాంధీ ఆశయాలని ఆచరణలో పెట్టాలని గ్రామ యువతను కోరారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల స్వతంత్ర రెడ్డి, మహమ్మద్ యాకుబ్ పాషా, సోంబోయిన ప్రసాద్,గోగ్గల చిట్టెమ్మ, జి. సురేష్ ,గ్రామస్తులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.



# గాంధీజీ ఆశయాలే దేశానికి మార్గదర్శకం



**అశ్వాపురం, అక్టోబర్ 2 (జనంసాక్షి):**
మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా అశ్వాపురం మండల కేంద్రంలోని ఓరుగంటి వీరయ్య భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.
మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను, ఆయన సత్యం, అహింసా సిద్ధాంతాలను నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, వేములపల్లి రమేష్, బూరెడ్డి వెంకటరెడ్డి, కాకా రాములు, మట్టా వీరభద్రారెడ్డి, బచ్చు వెంకటరమణ, కొర్లకుంట రాంబాబు, వేముల విజయ్, ఎస్.కె. గాలిబ్, తెల్లం వీరభద్రం, గడల చలపతిరావు, భట్టి వెంకన్న, దారా రాము తదితరులు పాల్గొన్నారు.

# స్వాములవారి లింగోటం గ్రామపంచాయతీలో ఘనంగా గాంధీ జయంతి

**విజయవంతంగా సాగిన గ్రామసభ**

**చౌటుప్పల్ అక్టోబర్ 2(జనం సాక్షి)**
అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి పనులు,పరిశుద్యం, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చించారు. సర్పంచ్ మాట్లాడుతూ... గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, స్వలంబన గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాతరాజు ధనుంజయ, అన్ని వార్డుల మెంబెర్స్,దేవస్థానం చైర్మన్, సింగిల్ విండో మాజీ చైర్మన్, మాజీ ప్రజా ప్రతినిధులు,అంగన్వాడీ టీచర్స్,ఆశ వర్కర్స్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం గ్రేటర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి, పాఠశాల ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



### బాలుర హాస్టల్ (బి)లో

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

ఖమ్మం, అక్టోబర్ 2, (జనంసాక్షి) :
జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ (బి), ఖమ్మంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు మహాత్మా గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పోషించిన కీలక పాత్రను, ఆయన అనుసరించిన సత్యం, అహింస, సత్యాగ్రహం, శాంతి సిద్ధాంతాలను విద్యార్థులకు వివరించారు. గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ క్రమశిక్షణ, పరిశుభ్రత, సేవాభావం వంటి మంచి విలువలను జీవితంలో ఆచరించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు జాతిపిత గాంధీజీ



**ఖమ్మం,ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 2, (జనంసాక్షి) :**
జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస, సత్యం, శాంతి, సత్యాగ్రహం వంటి విలువలను ఆయుధాలుగా చేసుకొని భారత స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని గుర్తు చేశారు.కార్యక్రమంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు కొండపల్లి శేషు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు దేశ బోయిన అరుణకుమారి, మోదుగు వెంకటేశ్వర్లు, ఏడిఏ భాస్కర్, వాణి మేడం ఇంజం కృష్ణార్జున రావు,శరత్ బాబు రవికుమార్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించారు.

## పెనుబల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన

పెనుబల్లి అక్టోబర్ 2 (జనంసాక్షి)
జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, తదితర సమస్యల పరిష్కారానికై జర్నలిస్టులు ఐక్య ఉద్యమానికి టీయూడబ్ల్యూజే (ఐజేయు) పిలుపులో భాగంగా పెనుబల్లి మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం వి.ఎం బంజర్ రింగ్ సెంటర్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పెనుబల్లి మండల ప్రెస్ క్లబ్ పాల్గొంది.



## ఆపదలో అండగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు. పీజీఆర్

### "బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.. కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా"

**గుర్రంపోడు: అక్టోబర్ 02 (జనంసాక్షి)**



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి (పీజీఆర్) సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. పిట్టలగూడ గ్రామానికి చెందిన కట్ట చంద్రయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించిన పీజీఆర్, భారీ ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు.కుటుంబ పెద్దను కోల్పోయిన బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన పీజీఆర్, "కష్టకాలంలో మీ కుటుంబానికి అండగా ఉంటాం" అంటూ భరోసా కల్పించారు. గాంధీ జయంతి రోజున బాధిత కుటుంబానికి చేయూత అందించడం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.పేద, బడుగు కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలుస్తున్న పీజీఆర్ సేవా కార్యక్రమాలు అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మునుకుంట్ల రాజేష్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కుర్మారెడ్డి, వెల్దండ వెంకట్ రెడ్డి, పోలే రామచంద్రం, కుంభం ప్రశాంత్ రెడ్డి, బలరాం, చింత రెడ్డి, రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**కల్లూరు, అక్టోబర్ 2:(జనం సాక్షి)**





కల్లూరు పట్టణంలో ఆర్యవైశ్య కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో, పట్టణ లోని సిహెచ్ఎన్ఆర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి సీతాచందర్రావు ముఖ్య అతిథిగా విచ్చేసి, భారత జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ చూపిన అహింస, శాంతి మార్గాలు ప్రపంచానికి ఎప్పటికీ ఆదర్శనీయమని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు అనుములు శ్రీనివాసరావు, కల్లూరు పట్టణ ఆర్యవైశ్య కమిటీ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు.



## గాంధీ ఆశయాలే ఆదర్శంగా.. విద్యార్థుల దండియాత్ర

### - సెయింట్ పాల్స్ లూథరన్ పాఠశాలలో ఘనంగా గాంధీ జయంతి

**భద్రాచలం అక్టోబరు 02 (జనంసాక్షి)**



భద్రాచలంలోని సెయింట్ పాల్స్ లూథరన్ పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ సత్యం, అహింస, క్రమశిక్షణ, పరిశుభ్రత వంటి ఆశయాలను ప్రతిబింబిస్తూ విద్యార్థులు నిర్వహించిన దండియాత్ర ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేస్తూ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డా. కె. అబ్రహం, హెడ్‌మిస్ట్రెస్ డా. కె. రాధా మంజరి, డైరెక్టర్లు ఎస్. రాజేష్, డా. కె. అలీనా శాంతి మాట్లాడుతూ గాంధీజీ బోధించిన విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేలా కార్యక్రమాలను నిర్వహించారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.



## విలేకరుల అభివృద్ధే టీయూడబ్ల్యూజే లక్ష్యం

### -మండల అధ్యక్షుడిగా గణపురం శంకర్ ఏకగ్రీవ ఎన్నిక

**పి.ఏ.పల్లి,అక్టోబర్ 2 (జనసాక్షి):**
విలేకరుల సమస్యల పరిష్కారంతో పాటు వారి సంక్షేమం,అభివృద్ధి కోసం టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందని నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే పి.ఏ.పల్లి మండల అధ్యక్షుడు గణపురం శంకర్ అన్నారు.టీయూడబ్ల్యూజే నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పి.ఏ.పల్లి మండల కేంద్రంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీయూడబ్ల్యూజే పి.ఏ.పల్లి మండల అధ్యక్షుడిగా గణపురం శంకర్ (క్యాపిటల్ ఇన్ఫర్మేషన్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షుడిగా మద్దిమడుగు సదానందం (సామాజిక తెలంగాణ),గౌరవ సలహాదారుగా బడుగుల కృష్ణ రవితేజ (నియోజకవర్గ ఇన్‌చార్జి), ఉపాధ్యక్షుడిగా గుండాల వెంకటేశ్వర్లు (ఆంధ్రజ్యోతి), ప్రధాన కార్యదర్శిగా భాష్పాక రవి (రవితేజం),సహాయ కార్యదర్శిగా బొడ్డుపల్లి కళాచారి (విఫైవ్ ప్రజావాణి), కోశాధికారిగా కోమండూరు శ్రీరమణ (జనం న్యూస్),ప్రచార కార్యదర్శిగా మాదర్ శంకర్ (మిషన్ 108 న్యూస్) ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా ధర్మాపురం అమరేందర్ (జనంసాక్షి),మద్దిమడుగు సాయి (సామాజిక తెలంగాణ),గోలి శ్రీధర్ (ఆర్ఎన్ఆర్ న్యూస్),నీలం తిరుమల్ (అక్షిత న్యూస్),ముండ్లగిరి (మిషన్ తెలంగాణ),భరత్ కుమార్ (సిక్స్ న్యూస్),పేర్ల జితేందర్ (క్యాపిటల్ ఇన్ఫర్మేషన్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు గణపురం శంకర్ మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న విలేకరుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు.విలేకరుల సంక్షేమం కోసం గ్రూప్ ఇన్సూరెన్స్,ఇంటి స్థలాలు,ఇళ్ల సాధనతో పాటు కమిటీ రిజిస్ట్రేషన్,బ్యాంకు ఖాతా ఏర్పాటు,భవిష్యత్‌లో సంక్షేమ నిధి ఏర్పాటు వంటి అంశాలపై సమష్టిగా ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు.విలేకరులు గౌరవప్రదంగా తమ వృత్తిలో రాణించేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.నూతన కమిటీ ఎన్నికకు సహకరించిన మండల విలేకరులతో పాటు నియోజకవర్గ,జిల్లా కమిటీ సభ్యులకు గణపురం శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం

### అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యాదవ్

**హాలియా జనం సాక్షి అక్టోబర్ 2**
సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరమని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అనుముల మండల పరిధిలోని పాలెం గ్రామంలో ముగ్గురు లబ్ధిదారులకు రూ.99,000 విలువైన చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరుజయవీర్ రెడ్డి సహకారంతో మంజూరైన ముగ్గురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు ఆర్థిక సహాయం అందేలా సహకరించిన గౌరవ ఎమ్మెల్యే కుందూరుజయవీర్ రెడ్డి కి మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.
కార్యక్రమంలో పాలెం సర్పంచ్ జిల్లా హరిబాబు మాట్లాడుతూ
పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమయంలో సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు



# ఆక్రమిత భూములను పేదలకు పంచాలి

❑కేవీపీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవంలో జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ డిమాండ్

❑దళితులకు భూ పంపిణీతో పాటు ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

**భువనగిరి, అక్టోబర్ 2 (జనంసాక్షి)**

గత ప్రభుత్వం ఆక్రమించుకున్న భూములు, ఫామ్‌హౌస్‌లను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని భూమిలేని దళితులు, పేదలకు పంపిణీ చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు ప్రైవేట్ పరిశ్రమల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.కేవీపీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం జిల్లా కేంద్రంలోని దుంపల మల్లారెడ్డి ట్రస్టు భవనం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ లింగం జెండాను ఆవిష్కరించారు.



అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ మాట్లాడుతూ.. 1998 అక్టోబర్ 2న ఏర్పడిన కేవీపీఎస్ దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలపై కొనసాగుతున్న అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా నిరంతర పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. దళితుల సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం, బడుగు, బలహీన, పీడిత వర్గాల ఐక్యత కోసం ఉద్యమాలను కొనసాగిస్తామని తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం, జస్టిస్ పున్నయ్య కమిషన్, స్మశాన వాటికల కోసం జీవో, ఉచిత విద్యుత్, కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాలు వంటి పలు హక్కుల సాధనలో కేవీపీఎస్ ఉద్యమాలు కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు, ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం నిర్వహించిన పోరాటాలు రాష్ట్రవ్యాప్తంగా విజయాలు సాధించాయని తెలిపారు.

తెలంగాణలో దళితుల జనాభా గణనీయంగా ఉన్నప్పటికీ భూమి కలిగిన వారి సంఖ్య తక్కువగా ఉందని కృష్ణ అన్నారు. దళితుల జనాభా నిష్పత్తికి అనుగుణంగా భూమి పంపిణీ జరగాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న ఎస్సీ, ఎస్టీల అసైన్‌మెంట్ భూములను తిరిగి పునరుద్ధరించాలని కోరారు.

చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ఇల్లు లేని ప్రతి దళిత కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యాజ్యోతి పథకం కింద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరారు.

కార్యక్రమానికి అతిథులుగా హాజరైన సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్, కల్లూరు మల్లేశం మాట్లాడుతూ.. ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాలతో కేవీపీఎస్ అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. వర్గ, ఆర్థిక, సామాజిక సమస్యలపై జరిగే పోరాటాల్లో కేవీపీఎస్‌తో కలిసి పనిచేస్తామని తెలిపారు.

కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ నాయకులు, సీఐటీయూ జిల్లా నాయకులు, వివిధ సామాజిక ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదు

**తుర్కపల్లి, అక్టోబర్ 02 (జనంసాక్షి)**

ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని ఎంఈఓ మంజూష రాణి అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన జిన్న పల్లి అరుణ ఉద్యోగ విరమణ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఉద్యోగ విరమణ సహజమని అన్నారు .పిల్లలు మంచిగా చదివి మంచి ప్రయోజకులు కావడానికి ఉద్యోగులు ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాలతి, బాలమణి ,రాధిక, మీనా, రజియా, రమేష్, సిఆర్పి సిబ్బంది భాస్కర్, శ్రీనివాస్ ,జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**సూర్యాపేట (జనంసాక్షి):**



పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో యువజన సంఘం సహకారంతో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ నందు మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలా మహాదేవ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్న మరొకరి ప్రాణం కాపాడవచ్చని అన్నారు.ఒక వ్యక్తి నుండి స్వీకరించిన రక్తాన్ని మాత్రమే మరొకరికి అందించగలుగుతామని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ, కోశాధికారి ఉప్పల శ్రవణ్ కుమార్,యువజన సంఘం అధ్యక్షులు మాడుగుల నవీన్, సెక్రెటరీ బోనాల నాగరాజు, ట్రెజరర్ బచ్చు జగన్, ఆర్యవైశ్య నాయకులు బండారు రాజా, కర్నాటి కిషన్, వెంపటి సురేష్, తోట శ్యామ్,తప్పీ గాంధీ,చల్లా లక్ష్మీకాంత్, గోపారపు రాజు, దోగుపర్తి ప్రవీణ్, సోమ ప్రవీణ్, సుమన్ వెంకన్న, మిట్టపల్లి రమేష్, కక్కిరేణి ప్రసాద్, బిక్కుమల్ల సంతోష్, వీర్లపాటి వెంకన్న, చల్లా సత్యనారాయణ, గుడిపాటి రమేష్, పబ్బతి ప్రవీణ్,పబ్బతి వేణుమాధవ్, దేవరశెట్టి నాగరాజు, బ్రాహ్మణపల్లి సంతోష్, బజ్జూరి శ్రీనివాస్, బొల్లం సురేష్ , ఒకుమారపు పద్మజ, బెలిదె లక్ష్మి, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలదే కీలకపాత్ర : ఎస్సై కుమార స్వామి

○ పోలీసులకు మూడో కన్నులా వాటి సేవలు ○ ఆరెగూడెంలో అవగాహన సదస్సు

**మోటకొండూరు, అక్టోబరు 2(జనంసాక్షి):**

మోటకొండూరు మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో స్థానిక ఎస్సై కుమారస్వామి యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం సీసీ కెమెరాల ఆవశ్యకత, భద్రతపై గ్రామస్తులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పెరుగుతున్న నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు పోలీసులకు మూడో కన్నులా పనిచేస్తాయని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో చోరీలు, ఇతర అవాంఛనీయ ఘటనలు జరిగినప్పుడు నేరస్థులను సులభంగా గుర్తించి, త్వరగా పట్టుకోవడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తమ ఇళ్లు, ప్రధాన వీధులు, కిరాణా షాపులు, వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినా, పగలు లేదా రాత్రి సమయాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం, శాంతిభద్రతల



పరిరక్షణకు ప్రజలందరి సహకారం ఎంతో అవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, పోలీసు సిబ్బంది రవి,పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రయాణికులకు అందుబాటులో ఆన్ లైన్ టికెట్ సౌకర్యం

సూర్యాపేట (జనంసాక్షి):



సూర్యాపేట నుండి హైదరాబాద్ కు ప్రతి 15 నిముషాలకు ఒక బస్ ను ఏర్పాటు చేసినట్లు టీజీఎస్ ఆర్టీసీ సూర్యాపేట డిపో మేనేజర్ వి.సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రీజినల్ మేనేజర్ నల్గొండ వారి సూచనల మేరకు దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం ఆన్ లైన్ ద్వారా బస్ టికెట్ రిజర్వేషన్ సౌకర్యం పొందవచ్చని తెలిపారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 7 డిపోలలో రిజర్వేషన్ సౌకర్యం కలదని అన్నారు.సూర్యాపేట నుండి శ్రీశైలంకు డీలక్స్ బస్సు ప్రతి రోజు ఉదయం 6.50, మరలా 9.30కి బయలుదేరుతందని తెలిపారు. ఈ బస్సు నల్గొండ, దేవరకొండ, అచ్చంపేట మీదుగా శ్రీశైలం వెళ్తుందని పేర్కొన్నారు.శ్రీశైలం నుండి సూర్యాపేటకు ఉదయం 4.30కు, మరలా మధ్యాహ్నం 3 గంటలకు బస్సులు బయలుదేరుతాయని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రయాణికులు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 7382943819లో సంప్రదించవచ్చని తెలిపారు.

# ఘనంగా సహభాగస్వామ్య గ్రామీణ మదింపు కార్యక్రమం

**చింతలపాలెం(జనంసాక్షి)**

విజయవాడ ఆంధ్ర లయోలా కళాశాల వ్యవసాయ విభాగం నాల్గవ సంవత్స రం విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమంలో భాగంగా చింతలపాలెం మండలం,దొండపాడు గ్రామంలోని రైతు వేదికలో సహభాగ స్వామ్య గ్రామీణ మదింపు కార్యక్రమా న్ని నిర్వహించారు.గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సూచనలు, సలహాలతో ఈ కార్యక్రమం విజయవం తంగా జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామ జనాభా,గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించి,దొండపాడు గ్రామ సంపూర్ణ రూపురేఖలు మరియు నీటి వనరుల వివరాలతో కూడిన నివేదికను రూపొందించారు.ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ అక్షిత్ సాయి మాట్లాడుతూ రైతులకు అవసరమైన అన్ని రకాల వసతులు,సాంకేతిక సాయం కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా అందుతాయని తెలిపారు.ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన గ్రామస్తులకు ,ప్రజాప్రతి నిధులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.



అనంతరం ఉద్యానవన శాస్త్రవేత్త సిహెచ్.నరేష్ మాట్లాడుతూ రైతులకు కావాల్సిన నాణ్యమైన విత్తనాలు,మందులు కేవీకేలో అందుబాటులో ఉంటాయని పేర్కొంటూ,ప్రత్యామ్నాయ పంటలు మరియు సాగు పద్ధతులపై రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీకే కో-ఆర్డినేటర్ ఎ.నరేష్,దొండపాడు గ్రామ ఉపసర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి,గ్రామ పెద్దలు అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి గోపిరెడ్డి పుల్లారెడ్డి, కొండా వీరారెడ్డి మరియు దొండపాడు గ్రామ రైతులు,ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఎంతో సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేసిన వ్యవసాయ విద్యార్థినులు కె.జాహ్నవి, ఎ.లోరా జాస్మిన్‌లతో పాటు తోటి విద్యార్థులను కేవీకే అధికారులు,గ్రామ పెద్దలు,రైతులు ప్రత్యేకంగా అభినందించారు.

# పాత్రికేయుల హక్కులను పునరుద్ధరించాలి

## మాడుగులపల్లి తహశీల్దార్‌కు వినతిపత్రం



**మాడుగులపల్లి, అక్టోబర్ 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర శ్రామిక పాత్రికేయుల టి యు డబ్ల్యు జే ఐ జే యు సంఘం పిలుపు మేరకు బుధవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మాడుగులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పాత్రికేయులు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం నిరసన తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాత్రికేయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దార్ సరోజ పావ నికి, అలాగే కార్యాలయ ఆవరణ లోని మహాత్మా గాంధీ చిత్రపటానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘ పాత్రికేయులు, టీయూడబ్ల్యూజే – ఐజేయూ మండల అధ్యక్షుడు షేక్ రసూల్, ప్రధాన కార్యదర్శి దర్శనం రాంబాబు మాట్లాడుతూ పాత్రికేయుల రక్షణ సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నూతన ప్రసార మాధ్యమాల కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని, జాతీయ స్థాయిలో ప్రత్యేక పాత్రికేయుల భద్రతా చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు రద్దు చేసిన శ్రామిక పాత్రికేయుల చట్టాల క్రింద ఉన్న చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించి, నూతన వేతన మండలిని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు నల్లగొండ జిల్లాలోని మాడుగులపల్లి మండలంతో పాటు అన్ని మండలాల్లో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న అర్హులైన పాత్రికేయులందరికీ ఇళ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే పాత్రికేయులకు కూడా ఆరోగ్య కార్డులు అందజేసి, నగదు రహిత మెరుగైన వైద్య సదుపాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సైదులు, సురేందర్, పొదిల్లా నాగరాజు, చెరుకుపల్లి రాజు, బొంగరాల శ్రీనివాస్, పెరమళ్ళ భరత్, బోలికొండ సైదులు, రామకృష్ణ, అఫ్జల్, నాగేందర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువులో ఘనంగా వి.బి.జీ. రామ్‌జీ గ్రామసభ



**మేళ్లచెరువు జనంసాక్షి :** మేళ్లచెరువు మండల కేంద్రంలోగాంధీ జయంతిని పురస్కరించుకుని మేళ్లచెరువు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శు క్రవారం వి.బి.జీ. రామ్‌జీ గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి, ఉపాధి కల్పన పనులను ప్రజల భాగస్వామ్యంతో గుర్తించేందుకు గ్రామసభలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వచ్చు పద్మావతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ పనులకు హాజరై ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో ఉపాధి కూలీలకు అవసరమైన మేరకు పనులు అందుబాటు లో ఉన్నాయని, వాటిని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. వి.బి.జీ. రామ్‌జీ పథకం కింద గ్రామ ప్రజలు, రైతులు, మహిళలు, యువత, దివ్యాంగులు, మహిళా సంఘాలు, ఉపాధి హామీ కూలీలకు ప్రయోజనం చేకూరేలా అవసరమైన పనులను గుర్తించాలని అధికారులు సూచించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా షెడ్ల నిర్మాణం, చెక్‌డ్యామ్‌లు, నీటి నిల్వ పనులు, బోర్ రీఛార్జ్, చేపల చెరువులు, ఫార్మ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, పంట కాలువలు, చెరువుల పూడికతీత తదితర పనులపై చర్చించారు. ఒక్కో జాబ్‌కార్డు దారునికి 125 రోజుల ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో గ్రామానికి అవసరమైన పనులను ప్రజల సమక్షంలో గుర్తించే ప్రక్రియ చేపట్టారు. గ్రామా భివృద్ధికి అవసరమైన పనులను ప్రజల అభి ప్రాయాలు, భాగస్వామ్యంతో ఎంపిక చేయడమే గ్రామసభ ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పసుపులేటి నాగమణిదుర్గాభవాని, ఎంపీడీవో ఖాజా అస్గర్ అలీ, గ్రామ కార్యదర్శి ఫరీద్ ప్రజాప్రతి నిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# కేంద్ర జనాభా గణనలో ఓబీసీ కాలమ్‌ను వెంటనే చేర్చాలి

## బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్



జాజిరెడ్డిగూడెం మండల **అక్టోబర్ 2 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న జాతీయ జనాభా గణన (సెన్సస్)లో ఎస్సీ, ఎస్టీలతో పాటు ఓబీసీలకు ప్రత్యేక కాలమ్ ను చేర్చాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అర్వపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఇచ్చిన హామీని విస్మరించి కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల వ్యతిరేక వైఖరి అవలంబిస్తోందని లింగంగౌడ్ మండిపడ్డారు. దేశంలో బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ప్రధానిగా ఉన్నప్పటికీ బీసీల సమస్యలు పరిష్కారం కాకపోవడం విచారకరమన్నారు. బీసీల జనాభా ఎంత ఉందో స్పష్టమైన లెక్కలు తేలితేనే విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వారి నిష్పత్తి ప్రకారం న్యాయమైన వాటా దక్కుతుందన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 40 ప్రశ్నలతో జారీ చేసిన కులగణన గెజిట్ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేకుండా ఇతర రాజకీయ పార్టీలు ప్రేక్షక పాత్ర వహించడం సరికాదన్నారు. ఓబీసీ జనాభా గణన సాధన కోసం జాతీయ స్థాయిలో అఖిలపక్ష పార్టీలు, మేధావులు, కుల సంఘాలతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బొల్లెపల్లి స్వామి గౌడ్, నాయకులు జక్కుల మధు, బైరు నాగరాజు గౌడ్, నకిరేకంటే సైదులు, బూడిద ప్రవీణ్, జోగు గణేష్, నోముల శేషు, సతీష్, శ్రీనివాస్ రెడ్డి, తీగల శ్యామ్, అంజి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత




**సూర్యాపేట (జనంసాక్షి):** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న బుస్స జ్ఞానసాయి హాస్టల్ ఫీజు నిమిత్తం విద్యార్థి తండ్రి బుస్స వీరకుమార్ కు సూర్యాపేట ఆర్యవైశ్య మిత్రుల ఆధ్వర్యంలో రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయంను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మిత్రమండలి సభ్యులు పోతుగంటి వెంకటేశ్వర్లు, కలకోట లక్ష్మయ్య మాట్లాడుతూ సూర్యాపేట మిత్రుల ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా పేద ఆర్యవైశ్యుల సహాయం కొరకు కొంత మంది మిత్రుల ద్వారా సేకరించి మొత్తాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా, పేద ఆర్యవైశ్యుల అభివృద్ధి కొరకు తమ వంతుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. బుస్స జ్ఞానసాయి హాస్టల్ ఫీజు నిమిత్తం సహకరించిన తప్పీ గాంధీ, యామా ప్రభాకర్, సింగిరికొండ ప్రదీప్, యామా దయాకర్, గజ్జి నవీన్, గుడిపాటి అంజయ్య, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, గుండా ఉపేందర్, మామిడి నాగవెంకట హరీష్, మనసాని నాగేశ్వరరావు, కలకోటి నరసయ్యకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మిత్రులు కుక్కడపు శ్రీనివాస్, వంగవీటి రమేష్, ఉప్పలంచు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మన బడి నీళ్లు.. ఎండమావులే!



- వేల రూపాయలు ఖర్చు చేసి కట్టిన కుళాయిలు నిరుపయోగం
- మాడుగులపల్లి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో అధ్వాన పరిస్థితి
- నల్లాలు ఊడిపోయి భయంకరంగా మారిన నిర్మాణాలు
- ఐదు ట్యాంకులు, నీటి శుద్ధి యంత్రం ఉన్నా తీరని విద్యార్థుల దాహార్తి
- విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంపై విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం

**మాడుగులపల్లి, అక్టోబర్ 01 (జనంసాక్షి):** సర్కారు బడుల రూపురేఖలు మారుస్తాం పేద పిల్లలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామంటూ ప్రభుత్వం తీసుకొచ్చిన మన బడి – మన ఊరు పథకం లక్ష్యం అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారిపోతోంది నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆవరణలో చోటుచేసుకున్న ఘటనే దీనికి ప్రత్యక్ష నిదర్శనం.

**రూ.వేలు వెచ్చించారు.. ఒక్క రోజూ నీళ్లివ్వలేదు!**

విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో పాఠశాల ఆవరణలో వేలాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి నూతనంగా కుళాయిల పీఠాన్ని నిర్మించారు కానీ ఆ నిర్మాణాన్ని ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు ఆ కుళాయిల నుంచి ఒక్క చుక్క నీరు కూడా రాలేదని, విద్యార్థులు అక్కడ నీళ్లు తాగిన రోజే లేదని స్థానికులు వాపోతున్నారు సరైన పర్యవేక్షణ, నిర్వహణ లేకపోవడంతో కుళాయిలకు ఉన్న నల్లాలు ఊడిపోయి, చూడటానికే భయంకరంగా, శిథిలావస్థకు చేరినట్లు తయారైంది.

**ఐదు నీటి ట్యాంకులున్నా.. దాహంతో అల్లాడుతున్న చిన్నారులు!**

పాఠశాల ఆవరణను పరిశీలిస్తే ఐదుకి పైగా పెద్ద నీటి ట్యాంకులు ఉన్నప్పటికీ పిల్లలకు నీళ్లు అందే పరిస్థితి లేదు దానికితోడు విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రం (వాటర్ ఫిల్టర్) కూడా పూర్తిగా మూలనపడి నిరుపయోగంగా మారింది. ట్యాంకులు ఉన్నాయి, శుద్ధి యంత్రం ఉంది, కొత్త కుళాయిలు ఉన్నాయి కానీ తాగడానికి మాత్రం బొట్టు నీరు దొరకక చిన్నారులు తీవ్రంగా అల్లాడిపోతున్నారు దాహం వేస్తే ఎక్కడో ఒకచోట కలుషిత నీటిని ఆశ్రయించాల్సి వస్తోందని, దీంతో తమ పిల్లల ఆరోగ్యం ఎక్కడ పాడవుతుందోనని తల్లిదండ్రులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం.. కనీస బాధ్యత లేదా?**

కళ్ల ముందే తమ పాఠశాల పిల్లలు మంచినీళ్ల కోసం ఇబ్బంది పడుతున్నా అక్కడ పనిచేస్తున్న బాధ్యతగల మండల విద్యాశాఖాధికారి గానీ, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గానీ కనీసం పట్టించుకోవడం లేదు. అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల బాధ్యతారాహిత్యం వల్లే ప్రభుత్వ సొమ్ము బూడిదలో పోసిన పన్నీరుగా మారుతోందని మండిపడుతున్నారు.

**ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి**

ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మాడుగులపల్లి పాఠశాల ఆవరణలోని నీటి శు ద్ధి యంత్రానికి, నీటి ట్యాంకులకు మరమ్మతులు చేయించాలని, కుళాయిలకు నల్లాలను అమర్చి విద్యార్థుల దాహార్తిని తీర్చాలని ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నిధుల డ్రా

## తప్పు ఒప్పుకున్న పంచాయతీ కార్యదర్శి



**చౌటుప్పల్ అక్టోబర్ 2 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో గాంధీ జయంతి పురస్కరించుకుని నిర్వహించిన విజిపిపి గ్రామసభ ఉత్కంఠ భరితంగా సాగింది. గతంలో గ్రామ పంచాయతీ కార్యదర్శిపై గ్రామస్తులు చేసిన అవినీతి, అక్రమాల ఆరోపణలపై డివిల్ పిఓ (డివిజనల్ పంచాయతీ అధికారి) ఇచ్చిన నివేదికపై గ్రామసభలో తీవ్ర చర్చ నడిచింది. ఈ నివేదికపై కార్యదర్శి స్పందిస్తూ.. తాను పంచాయతీరాజ్ చట్టంలోని నిబంధనలను పాటించకుండా 32 సార్లు నిధుల చెల్లింపులు (డ్రా) చేసినట్లు గ్రామ సభలో స్వయంగా ఒప్పుకున్నారు. అంతేకాకుండా, తాను మాత్రమే కాదు జిల్లాలోని దాదాపు 250 గ్రామపంచాయతీల్లో కూడా కార్యదర్శులు పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధంగానే నిధులను డ్రా చేశారంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు గ్రామ సభలో కలకలం రేపాయి. ఈ విషయంపై ఉన్నత అధికారులు వివరణ ఇవ్వాలని సర్పంచ్ కోరారు. గ్రామ సమస్యలపై గ్రామస్తులు నిలదీయగా, ఆమె సరైన సమాధానం చెప్పకుండా తానే కరెక్ట్ అంటూ గ్రామస్తులతో వాదనకు దిగడం గమనార్హం.

**ప్రోటోకాల్ ఉల్లంఘన:**
2018 పంచాయతీ రాజ్ చట్టం సెక్షన్ 6(3) సి నిబంధనల ప్రకారం గ్రామసభకు ఒక ప్రోటోకాల్ ఉంటుంది. అయితే దీనికి విరుద్ధంగా పిఎసిఎస్ చైర్మన్‌ను, టెంపుల్ చైర్మన్‌ను ప్రత్యేక ఆహ్వానితులుగా స్టేజీపైకి పంచాయతీ కార్యదర్శి ఆహ్వానించడంపై సర్పంచ్ నిరంజన్ గౌడ్ అసహన వ్యక్తం చేస్తూ, గ్రామ ప్రజలుగా, గ్రామానికి చెందిన వారు ఎవరైనా సమస్యల మీద స్పందించే అవకాశం, అధికారం ఉంటుంది కానీ నామినేటెడ్ పదవులు, ప్రోటోకాల్‌తో సంబంధం లేని వారిని ప్రత్యేక ఆహ్వానితులుగా వేదికపైకి పిలవడం నిబంధనలకు విరుద్ధం అన్నారు.

### గ్రామసభలో నిలదీసిన గ్రామస్తులు..

### సమాధానం చెప్పలేక వాగ్వాదం

### గ్రామంలో 'బెల్ట్ షాపుల' రద్దుకు

### గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం

**బెల్ట్ షాపుల రద్దుకు ఏకగ్రీవ తీర్మానం:**
గ్రామ సమస్యలపై సర్పంచ్ గీర్వాటి నిరంజన్ గౌడ్ స్పందిస్తూ ఊరిలోని ప్రతి సమస్యపై గ్రామస్తులకు కూలంకషంగా వివరణ ఇచ్చారు. గ్రామంలో విచ్చలవిడిగా నడుస్తున్న బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలని గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేయడంతో, గ్రామసభ ఏకగ్రీవంగా బెల్ట్ షాపుల రద్దుకు తీర్మానం చేసింది. అయితే ఈ నిర్ణయాన్ని బెల్ట్ షాప్ నిర్వాహకులు వ్యతిరేకించి, సభలో కాసేపు రభస సృష్టించారు. గ్రామ శ్రేయస్సు దృష్ట్యా బెల్ట్ షాపుల నిర్మూలనకు అందరూ సహకరించాలని సర్పంచ్ కోరారు.

# బైక్‌పై నుంచి జారిపడి యువకుడు దుర్మరణం

**చౌటుప్పల్ అక్టోబర్ 2(జనంసాక్షి)**



బైక్‌పై ప్రయాణిస్తుండగా నిద్రమత్తులో కిందపడి, వెనుక నుంచి వచ్చిన గుర్తుతెలియని వాహనం తలపై నుంచి దూసుకెళ్లడంతో ఒక యువకుడు అక్కడికక్కడే మరణించిన విషాద సంఘటన చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ జీ మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...కాకినాడకు చెందిన కుంచె లారెన్స్ (26), తండ్రి సత్యనారాయణ, ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ రెండు నెలల క్రితం హైదరాబాద్ వచ్చి ఎర్రగడ్డలోని ఒక హాస్టల్‌లో ఉంటున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం లారెన్స్ తన రూమ్‌మేట్ శివప్రసాద్‌తో కలిసి పల్సర్ బైక్ (ఓఖ 40ఒూ 8524) పై హైదరాబాద్ నుండి కాకినాడకు బయలుదేరారు. శివప్రసాద్ బైక్ నడుపుతుండగా, లారెన్స్ వెనుక కూర్చున్నాడు. వీరి బైక్ చౌటుప్పల్ సమీపంలోని పంతంగి టోల్ గేట్ వద్దకు రాగానే, తనకు విపరీతంగా నిద్ర వస్తోందని లారెన్స్ శివప్రసాద్‌కు చెప్పాడు. దీంతో వారు ప్రయాణాన్ని విరమించుకుని తిరిగి హైదరాబాద్ వైపు బయలుదేరారు. ఈ క్రమంలో తెల్లవారుజామున సుమారు 4:45 గంటల సమయంలో ఆందోల్ మైసమ్మ గుడి సమీపంలోకి రాగానే, వెనుక కూర్చున్న లారెన్స్ నిద్రమత్తులో బైక్ పైనుంచి కిందపడిపోయాడు. అదే సమయంలో వారి వెనుక నుంచి వస్తున్న ఒక గుర్తుతెలియని వాహనం లారెన్స్ తలపై నుంచి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో తలకు, శరీర భాగాలకు బలమైన రక్తగాయాలై లారెన్స్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చీకోటి సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నీటి లభ్యతకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలి

**ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి అక్టోబర్ (02)**
ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుని పంటల వైవిధ్యీకరణ చేపట్టాలని వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడి అశోక్ కుమార్ రైతులకు సూచించారు. శుక్రవారం పల్లెర్ల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో రైతులకు నీటి పొదుపు, పంటల ఎంపిక, తేమ సంరక్షణ, నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్స్ వినియోగం, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ పరిస్థితులకు అనుగుణంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను అధీకృత విక్రయ కేంద్రాల నుంచే కొనుగోలు చేయాలని, వాటి నాణ్యత, గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించి తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని తెలిపారు. ఎరువులు, పురుగుమందులను వ్యవసాయ నిపుణులు సూచించిన మోతాదులోనే వినియోగించాలని, నేలలో తేమను సంరక్షించే పద్ధతులను పాటించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న వివిధ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్, మాజీ జెడ్పీటీసీ కోడిత్యాల నరేందర్ గుప్తా, ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, రామలక్ష్మయ్య, మల్లారెడ్డి, నర్సిరెడ్డి, గోపాల్, ముసలయ్యతో పాటు రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.






# పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం ఎంజీ రోడ్డులో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పోస్టర్ ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, జిల్లా ఎస్పి నరసింహ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చైతన్యం కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి, కమిషనర్ హన్మంత రెడ్డి మాట్లాడుతూ పరిసరాల్లో పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహాత్మా గాంధీ ఆశయాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక స్థానం ఉందని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. స్వచ్ఛత కార్యక్రమాలను నిరంతరం కొనసాగించడం ద్వారా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సూర్యాపేటను నిర్మించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ రావు, డీఎస్పీ ప్రసన్న కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్, మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# లోడి జనార్దన్ గౌడ్ మృతికి బీఆర్ఎస్ నేతల నివాళి



**ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి అక్టోబర్ (02)**
మండల కేంద్రంలోని కామునిగూడెంకు చెందిన లోడి జనార్దన్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్ జనార్దన్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతదేహానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోరే భిక్షపతి, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, కొరటికల్ గౌడ సంఘం అధ్యక్షులు రాగటి యాదగిరి గౌడ్, గడ్డం దశరథ గౌడ్, నాతి రాజు గౌడ్, గుండెబోయిన ఐలయ్య గౌడ్, లోడి మధు గౌడ్, లోడి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పాల్వాయి గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి

**గుర్రంపోడు అక్టోబర్ 2 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని పాల్వాయి గ్రామ పంచాయతీలో గ్రామస్తుల సహకారంతో మరియు బుసి రెడ్డి ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను శుక్రవారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బు సిరెడ్డి పాండురంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాలను నియంత్రించడానికి సీసీ కెమెరాలు దోహద పడతాయని అన్నారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం గ్రామస్తుల సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బైరెడ్డి సత్యనారాయణ, గుర్రంపోడు మండలం ఉప సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు మంచికంటి ప్రసాద్, నాయకులు వెంకటాపురం అ చ్చాలు, టీఆర్ఎస్ డెమొక్రటిక్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్ మేకల వెంకన్న ముదిరాజ్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# వెలగని హైమాస్ట్ లైట్లు.. పట్టించుకునేదెవరు?

## చీకటిమయంగా పెద్దవూర.. షోకేస్‌కే పరిమితం

**పెద్దవూర అక్టోబర్ 2 (జనంసాక్షి)**
మండల కేంద్రమైన పెద్దవూరలో వీధి లైట్లు, ప్రధాన రహదారి వెంట ఏర్పాటు చేసిన హైమాస్ట్ దీపాలు వెలగకపోవడంతో రాత్రివేళల గ్రామం చీకటిమయంగా మారుతోంది. ప్రజల సౌకర్యం, వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఈ హైమాస్ట్ లైట్లు ప్రస్తుతం కేవలం ప్రదర్శన (షోకేస్) వస్తువులుగానే మిగిలిపోయాయని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రాకపోకలకు తీవ్ర అంతరాయం:**
పెద్దవూర మీదుగా ప్రధాన రహదారి వెళు_ండటంతో నిత్యం వందలాది భారీ వాహనాలు, ప్రయాణికుల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే, రాత్రివేళల్లో ప్రధాన కూడళ్ల వద్ద వెలుతురు లేకపోవడంతో వాహనదారులు, రహదారి దాటే పాదచారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి రాత్రివేళ వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు ఈ చీకట్ల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం:**
ఈ మార్గంలో టోల్‌గేట్ ఇంకా పూర్తిస్థాయిలో ప్రారంభం కాకపోయినప్పటికీ, హైవే నిర్వహణను చూడాల్సిన అధికారులు దీపాల మరమ్మతులపై అసలు దృష్టి సారించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. లక్షలు వెచ్చించి అమర్చిన లైట్లు వెలగకపోతే వాటి ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

**వెంటనే స్పందించాలి:**
ఇప్పటికైనా సంబంధిత హైవే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. రాత్రివేళల్లో పెద్దవూర ప్రధాన రహదారితో పాటు గ్రామంలోని వీధులు చీకటిమయం కాకుండా, పాడైపోయిన హైమాస్ట్, వీధి లైట్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





# మండల వ్యాప్తంగా ప్రత్యేక గ్రామ సభలు

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):**
గాంధీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం వీబీజీ రామ్జీ పనులపై మండల వ్యాప్తంగా 17గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా వీబీజీ రామ్జీ పనులపై చర్చించారు. ప్రతి రోజు వీబీజీ రామ్జీ పనులకు 150 మందికి పైగానే కూలీలు వచ్చేలా చూడాలని సర్పంచులు, అధికారులు సిబ్బందిని కోరారు. ఆయా సభలలో సర్పంచులు బి.కృష్ణమూర్తి, సీహెచ్. విద్యాసాగర్, వి.గంగయ్య, బి.ఇందిర, కె.వెంకన్న, పి.కరుణ, కె.శైలేందర్, కె.శ్రీనివాస్, ఎన్.యాదగిరి, అవెల్లమ్మ, కృష్ణనాయక్, కాంతమ్మ, ఎం.లలిత, బి.సైదులు, వీరాంజనేయులు, సీహెచ్. వెంకటమ్మ, వీరస్వామి, కార్యదర్శులు, ఉప సర్పంచులు వారు సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి




**సూర్యాపేట (జనంసాక్షి):**
దీర్ఘకాలికంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని టియుడబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో టియుడబ్ల్యూజె ఐజేయు దేశవ్యాప్త డిమాండ్ల డే నిర్వహించాలన్న పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్ష చేపట్టి, కొత్త బస్టాండ్ వద్ద రాస్తారోకో చేసి, భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు రాసిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరిని అవలంబిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలని, హెల్త్ కార్డులు, ఆరోగ్య భద్రత, కల్పించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని, రైల్వే పాసులను కూడా యధావిధిగా అమలు చేయాలని కోరారు.వృత్తిపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్న జర్నలిస్టులకు కనీస వేతనం అమలు



చేయాలని విజ్ఞప్తి చేశారు.టియుడబ్ల్యూజె ఐజేయు సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోల నాగేశ్వరరావు, డాక్టర్ కృష్ణ బంటు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు సమాజంలో రోజురోజుకు గౌరవం లేకుండా పోతుందని, ఇటీవల జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని, దాడులు నియంత్రణకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు.జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమాలలో ఆ సంఘ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయ్, జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శంకరమంచి రవీందర్ శర్మ, జిల్లా కోశాధికారి గుంటూరు రాము, దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్షుడు బాదే రాము, సీనియర్ జర్నలిస్టులు వర్ధెల్లి అరుణ కృష్ణ, నరసింహస్వామి, ఎలుక రామ్ రెడ్డి, దుబ్బాక మల్లారెడ్డి, సుంకరబోయిన వెంకటయ్య, ధనియాకుల వెంకటేశ్వర్లు, పల్లె మణిబాబు, మగ్రెడ్డి, కందుకూరి యాదగిరి, జివిస్ రెడ్డి, విక్రమ్, తల్లాడ చందన్, బైరబోయిన వెంకటేశ్వర్లు, షేక్ రషీద్, కందుల నాగరాజు, శిగ సురేష్, ఉయ్యాల నరసయ్య, కొండ్లె కృష్ణయ్య, వేణు, సుధాకర్, శ్రీరంగం వెంకన్న, సోమేశ్ గౌడ్, మామిడి శంకర్, పులుసు నాగరాజు, గుడిపూడి రామకృష్ణ,రామకృష్ణ, సురేందర్, జలగం మధు, తండు వెంకన్న, దుర్గం బాలు, అయోధ్య రెడ్డి,శంకర్, జహీర్, వల్దాస్ శంకర్, పాషా, రామచంద్ర రాజు,గుండాల లింగయ్య, లతీఫ్, అజీజ్, జానీపాషా, జలీల్, సయ్యద్, రాంబాబు, రామకృష్ణ, మీరా, రవి, మధు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.బుల్లెట్ ట్రైన్ కోసం జరుగుతున్న మౌన దీక్షకు జర్నలిస్టులు సంఘీభావం తెలిపారు.

# పేదింటి విద్యార్థినికి ఎంబీబీఎస్ సీటు

**నీట్‌లో జాతీయస్థాయి ర్యాంకుతో .. నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రవేశం**

**చండూరు, అక్టోబర్ 2 (జనంసాక్షి)**
పేదింటి విద్యార్థిని గొల్లగూడెం గ్రామానికి చెందిన నారముల గంగోత్రి నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించి నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. చండూరు పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో పాఠశాల విద్యను అభ్యసించిన గంగోత్రి, హైదరాబాద్‌లోని హయత్‌నగర్ శ్రీ వశిష్ట జూనియర్ కళాశాలలో బైపీసీ పూర్తి చేసి ఈ ఘనత సాధించింది. ఈ సందర్భంగా శ్రీ వశిష్ట కళాశాల చైర్మన్ లింగమనేని ప్రమీల గంగోత్రిని అభినందించారు. కళాశాల జీఎం వంశీ, డీన్ శ్రీనివాస్ గౌడ్, ఏజీఎం విజయ్ ప్రకాశ్ చండూరుకు విచ్చేసి కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ శేఖర్ ఆధ్వర్యంలో గంగోత్రిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శేఖర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన గంగోత్రి వైద్య విద్యకు ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమ పాఠశాల విద్యార్థిని వైద్య కళాశాలలో సీటు సాధించేందుకు కృషి చేసిన శ్రీ వశిష్ట కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థిని గంగోత్రి మాట్లాడుతూ.. కళాశాలలో ఉన్న మంచి విద్యా వాతావరణం, పటిష్టమైన విద్యా ప్రణాళిక వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మహబూబ్, చండూరు మార్కెటింగ్ ఇన్‌చార్జి పేర్ల గణేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు- పాశం గోపాల్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి

**గుర్రంపోడు, అక్టోబర్ 2 (జనంసాక్షి)**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు చేసిందేమీ లేదని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై నిర్లక్ష్యం చూపుతోందని అన్నారు. ప్రజలు సాగునీరు, త్రాగునీరు, విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటున్న పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ , కేటీఆర్ లపై రాజకీయ విమర్శలు కాకుండా, రైతులు, పేదలు, కూలీలు, యువత, మహిళల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో శ్రద్ధ చూపించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను సరిదిద్దుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన నిలబడతామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో నాయకులు మునుకుంట్ల రాజేష్ రెడ్డి, వేముల యాదయ్య, తేలుకుంట్ల కుర్మాల్ రెడ్డి, పోలే రామచంద్రం, వెల్దండ వెంకటరెడ్డి , బైరు బలరాములు, పాశం వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికకు సోలిపురంలో కసరత్తు

◆ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనుల గుర్తింపు

◆గ్రామ సర్పంచ్ నునావత్ సమ్మక్క అశోక్

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 2 (జనంసాక్షి):**
వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో భాగంగా తిరుమలాయపాలెం మండలం సోలిపురం గ్రామం లో శుక్రవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ నునావత్ సమ్మక్క అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామాభివృద్ధి, ఉపాధి కల్పన, నీటి సంరక్షణ, మౌలిక వసతులపై చర్చించారు.
గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడే శాశ్వత పనులను గుర్తించాలని నిర్ణయించారు. ఎల్నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఏఈఓ సాధన సూచించారు. ఫార్మ్ పాండ్స్, నీటి కుంటలు, జలసిరి కుంటల ద్వారా నీటిని సంరక్షించుకోవాలని రైతులకు సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి అర్హ కుటుంబానికి 125 రోజుల పని కల్పించేలా ప్రణాళిక రూపొందించాలని సమావేశంలో చర్చించారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని సర్పంచ్ నునావత్ సమ్మక్క అశోక్ తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జ్యోతి పీక్లా, పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు, ఫీల్డ్ అసిస్టెంట్ బి.అంజయ్య, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎల్ఏ రాగమయి సమయస్ఫూర్తికి అవాక్కైన మండల నాయకులు, అధికారులు

**పెనుబల్లి అక్టోబర్ 2 (జనం సాక్షి)**
సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి ఓ కార్యక్రమములో ప్రదర్శించిన సమయస్ఫూర్తికి మండల నాయకులు,అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పెనుబల్లి మండలం ఉప్పల చిలక గ్రామపంచాయతీ రైతు వేదికలో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డులు,సిఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాగమయి ప్రసంగిస్తున్న సమయంలో ఓ రైతు ప్రసంగం మధ్యలో ఎంఎల్ఏ ని ప్రశ్నించడానికి ప్రయత్నించాడు. అధికారులు, నాయకులు అతన్ని అడ్డుకున్నారు. దీంతో రాగమయి అడ్డుకున్న వారిని వారించి ఆ రైతుకు ప్రశ్నించేందుకు అవకాశం కల్పించారు. రాగమయి అతను అడిగిన విషయాలను ఓపిగ్గా విని సమయస్ఫూర్తితో తడుముకోకుండా, అప్పటికప్పుడే అతనికి వివరంగా, అర్థమయ్యే విధంగా అతను సంతృప్తి చెందే విధంగా సమాధానంచెప్పారు. రాగమయి చెప్పిన విషయాలను విని అర్థం చేసుకొని ఆ రైతు నవ్వుకుంటూ అక్కడ నుండి వెళ్లిపోయాడు. ఎంఎల్ఏ ఆ రైతు పట్ల ప్రదర్శించిన ఓపికను, సమయస్ఫూర్తితొ అప్పటికప్పుడే అతనికి వివరించిన తీరును, మండల నాయకులు అధికారులు ఒక్కసారిగా ఎంఎల్ఏ వంక చూస్తూ ఆశ్చర్యపోయారు. రాగమయి సహజంగా డాక్టర్ కావడం వలన ఆ ఓపిక, సమయస్ఫూర్తి స్వతహాగా ఉంటుంది. అందుకే ఆ రైతు పట్ల సమయస్ఫూర్తిని ప్రదర్శించారని మండల నాయకులు తమ అభిమాన నాయకురాల పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## పెనుబల్లిలో ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి పర్యటన

### గాంధీ విగ్రహానికి ఘన నివాళులు

### 45 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**పెనుబల్లి అక్టోబర్ 2 (జనం సాక్షి)**
శాసనసభ్యురాలు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి శుక్రవారం పెనుబల్లి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ముందుగా అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా వి ఎం బంజర్ రింగ్ సెంటర్ లో ఉన్న గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం.
మండల పరిధిలోని లింగగూడెం, ఉప్పల చలక, లంకపల్లి గ్రామాల్లో పెనుబల్లి మండలం కు చెందిన 45 మంది .లబ్ధిదారులకు రూ. 45,05,220 లవిలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించిచారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాళ్లు, అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామంలో బెల్ట్ షాపులు తొలగించాలి



**తుంగతుర్తి అక్టోబర్ 2 (జనం సాక్షి)**
గాంధీ జయంతి సందర్భంగా ఇకనుండి గ్రామంలో ఉన్న బెల్ట్ షాపులను తొలగించాలని కోరుతూ మండల పరిధిలోని గానుగుబండ గ్రామ ప్రజలు స్థానిక సర్పంచ్ మాతంగి వెంకటమ్మకు కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కొనసాగుతున్న బెల్ట్ షాపుల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనేకమంది ఆరోగ్యం చెడిపోయి మరణించారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని వివిధ యూత్ క్లబ్‌ల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు కలిసి సర్పంచ్‌కు వినతిపత్రం అందజేశారు. బెల్ట్ షాపుల వల్ల గ్రామంలో ప్రశాంత వాతావరణానికి విఘాతం కలుగుతోందని, ముఖ్యంగా మహిళలు, కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు తెలిపారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో ఉన్న బెల్ట్ షాపులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇట్టి సమస్య పై సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తక్షణమే స్పందించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ప్రజల సంక్షేమం, గ్రామంలో శాంతియుత వాతావరణం కోసం బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న యూత్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు

## సారపాకలో ఘనంగా స్వచ్ఛతా హి సేవ



**బూర్గంపహాడ్ అక్టోబరు 02 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామపంచాయతీ గాంధీనగర్‌లో ఐటీసీ బంధన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కిషోర్ శివరామ్ నాయక్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఐటీసీ ప్రతినిధులు చంగల్‌రావు, జయప్రకాష్‌తో పాటు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, స్వచ్ఛంద సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. మొక్కలు నాటడంతో పాటు పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రతి ఇంట్లో మొక్కలు నాటి స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సర్పంచ్ కిషోర్ శివరామ్ నాయక్ పిలుపునిచ్చారు.

## దోమల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి

### పంచాయతీకి గ్రామ యువత వినతి



**చంద్రుగొండ, అక్టోబర్ 2 (జనంసాక్షి):**
వాతావరణ మార్పుల కారణంగా గ్రామంలో దోమల సంఖ్య పెరిగి, జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున తక్షణమే దోమల నివారణ చర్యలు చేపట్టాలని గ్రామ యువత కోరారు.ఈ మేరకు శుక్రవారం ఉదయం నిర్వహించిన గ్రామసభలో పంచాయతీకి సంబంధించిన సమస్యలపై గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాయి రాజా మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడంతో పాటు ఫాగింగ్ స్ప్రే చేయించాలని కోరారు.పంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని, సమస్యను పరిష్కరించకపోతే పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో హరికృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా కెవిపిఎస్ 29వ ఆవిర్భావ వేడుకలు



ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 2 ( జనం సాక్షి)
సామాజిక అణచివేత, ఆర్థిక దోపిడీలపైన ఐక్య ఉద్యమాలు చేపట్టాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న చర్మకారుల అడ్డా వద్ద ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాలతో కూడిన సంఘం యొక్క జెండాను కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ఆవిష్కరించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కెవిపిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ సభలో తెలంగాణ రైతు సంఘం (ఎఐకెఎస్) జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ లు మాట్లాడుతూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో గత 28 ఏళ్లలో ఎన్నో సామాజిక ప్రజా పోరాటాలు చేపట్టి అనేక విజయాలను సాధించిన సంఘంగా గుర్తింపు పొందిందని, ప్రధానంగా జస్టిస్ పున్నయ్య కమిషన్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం, శ్మశాన వాటికల కొరకు 1235 జీవో, ఉచిత విద్యుత్ కోసం 382 జీవోలను సాధించడమే కాకుండా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పకడ్బంది అమలు కొరకు, కులాంతర వివాహాలు చేసుకున్న జంటల రక్షణ కొరకు అనేక పోరాటాలు నిర్వహించి దళితులకు, పేదలకు భరోసా కలిగించిందని వారు వివరించారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులపై, మహిళలపై, మైనార్టీలపై కుల వివక్ష దాడులు, సాంఘిక బహిష్కరణలు, హత్యలు, అత్యాచారాలు రెట్టింపు స్థాయిలో పెరిగాయని, వీటిని అరికట్టాల్సిన పాలకులు దాడులు చేసేవారికి సహకరించడం, సన్మానాలు చేయడం దుర్మార్గమన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మెరుగు సత్యనారాయణ, యర్రా శ్రీనివాసరావు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, నకరికంటి చిరంజీవి, కర్లకుంట నరేష్, కేజీకేఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్, కొండం కరుణాకర్, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా నాయకురాళ్ళు భాగం అజిత, నందిపాటి పావని, సుమతి, బీబీ, కెవిపిఎస్ త్రీ టౌన్ నాయకులు ఎస్ కె సైదులు, హెచ్ వెంకటేశ్వర్లు, రాంబాబు, హెచ్ పీరయ్య, రూరల్ మండల నాయకులు వడ్లమూడి నాగేశ్వరరావు, పగిడిపల్లి వెంకట్రావు, వరకుమార్, యాదగిరి, నందిగామ కృష్ణ, టూ టౌన్ నాయకులు పి సుభాష్, మందుల వెంకన్న, తురక నాగేశ్వరరావు, లక్ష్మయ్య, శాంతయ్య, అర్బన్ నాయకులు గద్దల జనార్దన్, చర్మకారుల సంఘ నాయకులు బాలరాజు, నాగరాజు, జార్జి, రైతు కూలీ సంఘం నాయకులు తిమ్మిడి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి



## ఓయూ పీహెచ్‌డీ విద్యార్థి కంపాటి వెంకట్ గౌడ్ మృతికి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ నివాళి

**తిరుమలయపాలెం అక్టోబర్ 2 (జనం సాక్షి)**

ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ విద్యార్థి, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ఎదుళ్లచెరువు గ్రామానికి చెందిన కంపాటి వెంకట్ గౌడ్ దారుణ హత్యకు గురై మృతి చెందడం తీవ్రగ్భ్రాంతికి గురిచేసిందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. శుక్రవారం వెంకట్ గౌడ్ భౌతికకాయాన్ని సందర్శించిన లింగంగౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎవరికి ఎలాంటి హాని తలపెట్టని వెంకట్ గౌడ్‌ను దారుణంగా హత్య చేయడం అత్యంత బాధాకరమని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆయన అకాల మరణం ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, ఓయూ విద్యార్థి లోకానికి తీరని లోటని అన్నారు. చిన్న వయసులోనే ఆయన మృతి చెందడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని,ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బిసి విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు బొల్లెపల్లి స్వామి గౌడ్, జక్కుల మధు, బైరు నాగరాజు గౌడ్, ఖమ్మం జిల్లా టీజేఏసీ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ నకిరేకంటే సైదులు, బూడిద ప్రవీణ్,జోగు గణేష్, నోముల శేషు, సతీష్, శ్రీనివాస్ రెడ్డి,తీగల శ్యామ్మ,అంజి, శ్రవణ్ సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ షేక్ బషీరుద్దీన్ కొలిచలం స్వామి గ్రామ సర్పంచ్ వినోద తదితరులు పాల్గొన్నారు.

## విబిజి రాంజీ బిల్లును రద్దు చేయాలి

**ఏదులాపురం మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నంద్ర ప్రసాద్..**

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 2 (జనంసాక్షి):**

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం రూరల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో వి.బి.జి.రాంజీ బిల్లును వెంటనే రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక తమ్మినేని సుబ్బయ్య భవనం నుండి వరంగల్ క్రాస్ రోడ్డు చౌరస్తా వరకు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి నంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పథకాల పేర్లు మార్చడం తప్ప గ్రామీణ పేదల సంక్షేమం కోసం కొత్తగా చేస్తున్నది ఏమీ లేదని, విబిజి రాంజీ పేరు మార్చి మళ్ళీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని,ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కలిపిన 12 గ్రామాలు 32 వార్డులలో ఈ పథకాన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చి నిరుపేద ప్రజలకు ఉపాధి అవకాశాలు చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఊరడి సుదర్శన్ రెడ్డి, సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కారుమంచి గురవయ్య, వడ్లమూడి నాగేశ్వరరావు, సంఘం డివిజన్ నాయకులు గుంటి వెంకన్న హనీష్ , రైతు సంఘం నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, తోట పెద్ద వెంకటరెడ్డి, కెవిపిఎస్ రూరల్ మండల కార్యదర్శి పగిడిపల్లి వెంకటరావు,ప్రజా నాట్య మండలి పాలేరు డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణ, ఐద్వా పాలేరు డివిజన్ కార్యదర్శి పెండ్యాల సుమతి, నాయకులు ఏటుకూరి ప్రసాదరావు, గోపి గోగుల నాగరాజు, బాలరాజు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.




# పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఎకరానికి రూ.25 వేల నష్ట పరిహారం అందించాలి
- సేవాలాల్ సేన రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ నాయక్ డిమాండ్



**టేకులపల్లి, అక్టోబర్ 2(జనంసాక్షి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని పత్తి రైతులు ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం మూలాన ఆశించిన దిగుబడి రాక తీవ్ర ఆవేదన చెందుతున్నారని,వర్షాలు తక్కువగా కురవడంతో పత్తి మొక్కల ఎదుగుదల మందగించిందని, చెట్లకు కాయలు తక్కువగా కాయడంతో పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోయిందని, దీంతో పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలయ్యారని, పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని,ఎకరానికి రెండు నుంచి మూడు క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చే పరిస్థితి ఉన్నందున,పెట్టుబడి ఖర్చులు కూడా తిరిగి వచ్చేలా లేవని ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో క్షేత్ర పరిశీలన చేసి నష్టపోయిన పత్తి పంటను సర్వే చేసి, ప్రభుత్వం ద్వారా ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని సేవాలాల్ సేన రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ నాయక్ డిమాండ్ చేశారు. పత్తి సాగు కోసం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులపై వేలాది రూపాయలు వెచ్చించిన రైతులకు, ఆశించిన దిగుబడి రాకపోవడంతో ఆర్థిక భారం పెరిగింది. పంట దిగుబడి తగ్గడంతో బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను ఎలా చెల్లించాలో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే గుర్తించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు. ఎకరానికి రూ. 25 వేల నష్టపరిహారం ఇవ్వాలి అదేవిధంగా రైతుల బ్యాంకు రుణాల మాఫీకి చర్యలు తీసుకోవాలని, పత్తికి క్వింటాల్‌కు రూ. 15 వేల కంటే తగ్గకుండా గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు తగిన ధర లభించకపోతే అప్పుల భారం మరింత పెరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తేజావత్ వస్రం, జాటోత్ బాల, భూక్య లచ్చ, రాజమ్మ, భూక్య సుశీల, ఇస్లావత్ ఆది, శైలజ తదితరులు పాల్గొని పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పనుల ఎంపికపై గ్రామ సభలు

**టేకులపల్లి, అక్టోబర్ 2(జనంసాక్షి):**



అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా టేకులపల్లి మండలంలోని 36 గ్రామ పంచాయతీలలో ప్రత్యేక గ్రామసభ లను ఆయా గ్రామ పంచాయతీల సర్పంచుల అధ్యక్షుతన నిర్వహించారు. మేల్లమడుగు, గంగారాం గ్రామపంచాయతీలో జరిగిన గ్రామ సభలకు టేకులపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కొండపల్లి శ్రీదేవి హాజరయ్యారు. ఈ గ్రామ సభలలో ముఖ్యంగా వి జి ఆర్ ఏ ఎం జి (వికసిత్ భారత్– గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజవిక మిషన్ (గ్రామీణ్) ఎఒఖఖ (వికసిత గ్రామపంచాయతీ ప్రణాళిక) ప్లానింగ్ పై చర్చ, 375 రకాల పనులలో అవసరం వున్న పనుల ఎంపిక గ్రామస్తుల సమక్షంలో రిసోర్స్ మ్యాప్ సోషల్ మ్యాప్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేలమడుగు, గంగారం సర్పంచ్లు ఈర్పా విజయ, ఏర్పా రుక్మిణి లు ఉప సర్పంచ్ ఈసం శ్రీనివాస్, కోర్సా చుక్కమ్మ, ఏపీవో కాళంగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, కార్యదర్శులు సునీల్, అనిల్, టెక్నికల్ అసిస్టెంట్ వెంకట రమణ, ఫీల్డ్ అసిస్టెంట్ సరిత, వార్డ్ మెంబెర్స్,ఇతర శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఏడిఏ తాతారావు

**పినపాక, అక్టోబర్ 02 (జనంసాక్షి):**



పినపాక మండల కేంద్రంలోని ఎస్సి బాలుర వసతి గృహాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఏడిఏ తాతారావు, స్థానిక సర్పంచ్ అరిగేలా అలివేలుతో కలిసి సందర్శించి, వసతి గృహంలోని విద్యార్థులతో సహపంక్తి భోజనం చేయడం చేసి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం విద్యార్థుల వసతి, భోజనం, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతున్న తీరును పరిశీలించి, వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఏడిఏ తాతారావు సూచించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని స్లాబ్ లీకేజీ, స్నానాలు గదుల సమస్య, ప్రహరీ గోడ లేకపోవడం, ఫ్లోరింగ్ శిథిలావస్థకు చేరటం, వసతి గృహంలో ఇతర సమస్యలను పరిశీలించిన వారు వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని విద్యార్థులకు తెలిపారు. అనంతరం వసతి గృహ రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## విబిజి రాంజీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఏ డి ఏ తాతారావు

**పినపాక, అక్టోబర్ 02(జనంసాక్షి):**

గాంధీజీ జయంతిని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో మండల కేంద్రంలోని పినపాక పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభకు ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఏడిఏ తాతారావు హాజరవడం జరిగింది. స్థానిక సర్పంచ్ అరిగెల అలివేలు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా అధికారి ఏ డి ఏ తతారావు మాట్లాడుతూ వి బి జి రాంజీ పథకంలోని 318 అంశాలపై ప్రతి గ్రామస్తుడు అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ పథకం ద్వారా వ్యవసాయ పంట కాలువలు, రహదారి నిర్మాణాలు, ఇంకుడు గుంతల నిర్మాణం, గ్రామాల్లో డ్రైనేజీల నిర్మాణం, నూతన భవనాలు, ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన అనుమతులను త్వరితగతిన పొందే అవకాశం ఉంటుందని గ్రామ స్తులకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటే గ్రామాభివృద్ధి తప్పక జరుగుతుందని అధికారుల సహకారంతో అవసరమైన పనుల మంజూరు చేయించుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం



ఉన్న నేపథ్యంలో మండలంలోని రైతులు వ్యవసాయ పంట సాగు చేయకుండా వాణిజ్య పంటలను సాగు చేయాలని కోరారు. వి బి జి రాంజీ పథకం ద్వారా వాణిజ్య పంటల సాగుకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సబ్సిడీలను రైతులు అందిపుచ్చుకోవాలని తద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించిన వారవుతారని రైతులకు సూచించారు. గ్రామసభ నిర్వహణ అనంతరం పంచాయతీ సిబ్బంది సహకారంతో పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో గ్రామపంచాయతీ ముఖ చిత్రాన్ని రంగురంగుల ముగ్గులతో తీర్చిదిద్దిన అనంతరం వి బి జి రాంజీ పినపాక పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ సోంపల్లి శ్రీను గ్రామంలోని వనరులు, గృహాలు, రహదారులు ఇతర ప్రాంతాలపై మ్యాప్ ద్వారా గ్రామస్తులకు వివరించడం జరిగింది. ఈ గ్రామసభలో గ్రామ స్తులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కమిషనర్ ను తొలగించాలి

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 2 (జనంసాక్షి)

ఈరోజు ఖమ్మం పాత బస్టాండ్ సెంటర్లో ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుండి తొలగించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాము. ఈ కార్యక్రమాన్ని పెన్షనర్స్ సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి రవికుమార్ ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే విధులు నుండి తొలగించాలని మరియు ప్రజాపోరాటల ద్వారా పాలకవర్గాల మెడలు వంచి సాధించుకున్న ఈ ఓటు హక్కును జ్ఞానేశ్ కుమార్ కాలరాశారు అని అన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి రాజ్యాంగ బద్ధంగా ఉన్న ఓటు హక్కులను తొలగించడం అనేది ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని ఆయన అన్నారు. సుమారు 13 కోట్ల మంది అర్హులైన ఓట్లను తొలగిస్తూ బీజేపీ అనుకూల సవరణలతో ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారు అని ఆయన అన్నారు. తక్షణమే సర్ ప్రక్రియను నిలుపుదల చేసి, తొలగించిన ఓట్లను తిరిగి చేర్చాలని కోరారు. కావున ఈ దేశంలో స్వతంత్రంగా పనిచేసే ఎన్నికల వ్యవస్థని అపహాస్యం చేసి, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని ఆయన అన్నారు. కావున సి ఈ సి జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే పదవి నుండి తొలగించి, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు జి రామయ్య ఆవుల అశోక్, టీపీటీఫ్ రాష్ట్ర నాయకులు వి మనోహర్ రాజ్, మాస్ లైన్ జిల్లా నాయకులు సిహెచ్ శిరోమణి టీ ఝాన్సీ కే శ్రీనివాస్ ప్రతాప్ నేని శోభ సత్యార్థియా, చంటి, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్.మురలికృష్ణ . సూర్య. కార్తీక్ గణేష్ బాలు శ్రీనాథ్ చిట్టి తదితరులు పాల్గొన్నారు.



# దూదేకులపై రాజకీయ వివక్ష తగదు

- 15 వేల ఓటర్లున్నా ప్రాతినిధ్యం కరువు
- జనాభా దామాషా ప్రకారం పదవులు కేటాయించాలి
- సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సయ్యద్ బాషా డిమాండ్



ఖమ్మం, (జనంసాక్షి) : ఖమ్మం నగరంలో గణనీయమైన సంఖ్యలో ఉన్న నూర్ బాషా (దూదేకుల) కులస్తులపై రాజకీయ పార్టీలు వివక్ష చూపడం తగదని తెలంగాణ నూర్ బాషా దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ బాషా ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నగరంలోని 60 డివిజన్ల అధ్యక్షులను ప్రకటించిందని, అందులో ముస్లిం మైనార్టీలకు 9 స్థానాలు కల్పించడం అభినందనీయమన్నారు. అయితే ఇస్లాం ధర్మాన్ని పాటిస్తున్న దూదేకులకు ఒక్క డివిజన్ అధ్యక్ష పదవి కూడా ఇవ్వకపోవడం తీవ్ర అన్యాయమన్నారు. నగర పరిధిలో దాదాపు 14 వేల నుంచి 15 వేల వరకు దూదేకుల ఓటర్లు ఉన్నారని, వారిని విస్మరించడం సరికాదన్నారు. జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు స్పందించి తమ వర్గానికి సముచిత స్థానం కల్పించాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల, సార్వత్రిక ఎన్నికల్లో తమ జనాభా దామాషా ప్రకారం ఏ రాజకీయ పార్టీ గుర్తింపు ఇస్తుందో ఆ పార్టీకే మద్దతు ప్రకటిస్తామని స్పష్టం చేశారు. త్వరలోనే నగరంలోని అన్ని డివిజన్ కమిటీలతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణ, ఎజెండాను ప్రకటిస్తామని ఆయన తెలిపారు.



# మల్టీపర్పస్ వర్కర్లకు రూ.15 లక్షల ప్రమాద బీమా

## పోస్టాఫీసు ద్వారా బీమా.. ధ్రువీకరణ పత్రాల అందజేత

ఖమ్మం రూరల్, అక్టోబర్ 2 (జనంసాక్షి)

గ్రామపంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణతో పాటు ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఖమ్మం రూరల్ మండలం లోని ఎం.వెంకటాయపాలెం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు రూ.15 లక్షల ప్రమాద బీమా కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోస్టాఫీసు ద్వారా బీమా చేయించి, అందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను గురువారం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా కార్మికులకు అందజేశారు.ఈ సందర్భంగా మల్టీపర్పస్ వర్కర్లను గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, ప్రజా సేవలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో కీలకంగా పనిచేస్తున్న కార్మికులకు ప్రమాద బీమా కల్పించడం వారి కుటుంబాలకు భరోసా కల్పించే చర్యగా పలువురు పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ వేగినాటి విజయకుమార్ మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణలో మల్టీపర్పస్ వర్కర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఎండా, వానలను లెక్కచేయకుండా గ్రామ పారిశుధ్యాన్ని కాపాడుతూ ప్రజలకు సేవలందిస్తున్న కార్మికులకు ప్రమాద బీమా కల్పించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ బీమా వారి కుటుంబాలకు ఆపద సమయంలో ఆర్థిక భద్రతగా నిలుస్తుందని తెలిపారు. మల్టీపర్పస్ వర్కర్ల సంక్షేమానికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు.మల్టీపర్పస్ వర్కర్లకు ప్రమాద బీమా కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోళ్లపూడి సుమతి, పంచాయతీ కార్యదర్శి శ్రీహరికృష్ణ, పాలకవర్గ సభ్యులు,గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, మల్టీపర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన అభ్యర్థులకు ఉచిత శిక్షణ..

## గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 2 (జనంసాక్షి)

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన గిరిజన అభ్యర్థులకు తెలంగాణ పోలీస్ శాఖ నిర్వహించే సబ్ ఇన్స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్ నియామక పరీక్షల ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఎం. ఫిరంగి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీడీఏ భద్రాచలం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు చెందిన 100 మంది గిరిజన అభ్యర్థులకు ఈ ఉచిత శిక్షణ అందించబడుతుందని ఆయన అన్నారు.ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉచిత కోచింగ్, స్టడీ మెటీరియల్, పరీక్షా విధానంపై అవగాహనతో పాటు ఫిజికల్ ప్రాక్టీస్ టెస్టులు నిర్వహిస్తారని, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో నివాసముంటూ, 2026 నియామకాల కొరకు దరఖాస్తు చేసుకున్న గిరిజన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని ఉప సంచాలకులు అన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయ పరిమితి రూ.3 లక్షలకు మించకూడదని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు అర్హత పరీక్ష (స్క్రీనింగ్ టెస్ట్), మెరిట్, ఇంటర్మీడియట్, డిగ్రీ మార్కుల ప్రాతిపదికన ఎంపిక ప్రక్రియ ఉంటుందని ఆయన అన్నారు.ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఈ నెల 1 నుండి 7 వ తేదీ వరకు ఉపసంచాలకుల కార్యాలయం, ఐటీడీఏ భద్రాచలం నందు దరఖాస్తులు స్వీకరిస్తారని, స్క్రీనింగ్ టెస్ట్ ఈ నెల 10 న నిర్వహించి, ఫలితాలు, సర్టిఫికెట్ల పరిశీలన ఈ నెల 12 న చేపడతారని ఉప సంచాలకులు తెలిపారు. తరగతులు ఈ నెల 15 నుండి ప్రారంభం కానున్నాయని అన్నారు.దరఖాస్తుతో పాటు కులం, ఆదాయం, నివాస ధృవీకరణ పత్రాలు, ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ మెమోలు, పోలీస్ నియామకం కొరకు 2026 నోటిఫికేషన్ లో దరఖాస్తు చేసుకున్న రశీదు కాపీ జతచేయాలని, ఇతర వివరాలకు ఐటీడీఏ భద్రాచలం పిఐటిసి ప్రిన్సిపాల్ డా. ఎం. వీర నాయక్ ని ఫోన్ నెంబర్ 8978477345 లో సంప్రదించవచ్చని అన్నారు. అర్హులైన గిరిజన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఇటికాల రామకృష్ణ ఎన్నిక

## విద్యార్థి సమస్యలపై రాజీలేని పోరాటాలు: ఇటికాల

## ఖమ్మంలో యూనివర్సిటీ, ఐఐటీ, ఐఐఎం ఏర్పాటు చేయాలి



ఖమ్మం, (జనంసాక్షి): అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఖమ్మం జిల్లాకు చెందిన ఇటికాల రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హనుమకొండ వేదికగా ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఘనంగా జరిగిన ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ ముగింపు సందర్భంగా నిర్వహించిన నూతన కార్యవర్గ నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థి ఉద్యమాల్లో తనపై సంపూర్ణ విశ్వాసం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన ఏఐఎస్ఎఫ్ జాతీయ, రాష్ట్ర సమితులతో పాటు, ఎల్లవేళలా ప్రోత్సహిస్తున్న సీపీఐ ఖమ్మం జిల్లా సమితికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో మిలిటెంట్ తరహా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఖమ్మం జిల్లా విద్యార్థుల భవిష్యత్తు కోసం జిల్లాలో వెంటనే జనరల్ యూనివర్సిటీతో పాటు ఐఐటీ, ఐఐఎం వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను నెలకొల్పాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో విద్యార్థుల పక్షాన నిలబడి అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తామని, భవిష్యత్ ఉద్యమాల ద్వారా ఏఐఎస్ఎఫ్‌ను తిరుగులేని బలమైన శక్తిగా నిలబెట్టేందుకు శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# ఇచ్చిన హామీని నెరవేర్చిన గ్రామ సర్పంచ్

చింతలపాలెం(జనంసాక్షి)

దొండపాడు గ్రామం ఆదర్శ కాలనీలో గత 20 సంవత్సరాలు నుంచి కాలువ లేక ఇబ్బంది పడుతున్న కాలనీ ప్రజలకు అడగంగానే కాలువ కట్టిస్తా అని హామీ ఇచ్చి హామీని నెరవేర్చిన దొండపాడు గ్రామ సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య యాదవ్.ఈ కార్యక్రమంలో ఎనిమిదో వార్డ్ మెంబర్ షేక్ చిన్న అల్లా భక్ష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ల గురునాథం,షేక్ పటాన్ బి,షేక్ కరీం,మౌలాలి,గడ్డం సతీష్,పోటు శేషు మరియు మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ దొంగల కార్తీక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థల పరిరక్షణకు ఐక్య పోరాటం

- ఢిల్లీ ఆందోళనను జయప్రదం చేయాలి..
- బొల్లి వెంకటరాజు..

భద్రాచలం అక్టోబరు 02 (జనంసాక్షి)



విద్యుత్ సంస్థలను ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగిస్తూ పరిరక్షించేందుకు ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు ఐక్యంగా పోరాడాలని టీజీయూ ఈఈయూ రాష్ట్ర నాయకులు, ఎన్పీడీసీఎల్ కంపెనీ కార్యదర్శి బొల్లి వెంకటరాజు పిలుపునిచ్చారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లే విధానాలను తిప్పికొట్టాలని కోరారు. భద్రాచలంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. కొత్త కార్మిక చట్టాలతో ఉద్యోగ భద్రత, వేతనాలు, పని పరిస్థితులు, కార్మిక హక్కులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిసెంబరు 1, 2, 3 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి, టీజీయూఈఈయూ జిల్లా గౌరవ అధ్యక్షులు కొలగాని రమేష్, జిల్లా అధ్యక్షులు కునూరాజు శ్రీనివాస్, కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి పులి గణేష్, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు వర్మ, కార్యదర్శి పదిలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.